



RNI TELTEL/2024/89620

తెలంగాణ

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక






ప్రచురణ : తెలంగాణ | సంపుటి 01 | సంచిక 185 | సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు | పేజీలు - 08 | మంగళవారం 25 - ఆగష్టు - 2026 | వెల రూ. 5 /-

## సారంపల్లి మృతి పట్ల కేసీఆర్ సంతాపం



- రైతు సంఘం నేత సారంపల్లి మల్లారెడ్డి కన్నుమూత
- గొప్ప రైతు ఉద్యమ నాయకుడనికేసీఆర్ కితాబు
- ఆయన మరణం భారత రైతాంగ పోరాటాలకు తీరని లోటు అని వ్యాఖ్య

2

## రేవంత్‌తో భట్టి అత్యవసర భేటీ..

కొండా సురేఖ అంశంపైనే ప్రధాన చర్చ?



- రేవంత్‌రెడ్డితో భట్టి విక్రమార్క అత్యవసర భేటీ
- కొండా సురేఖ వ్యాఖ్యలపై ప్రధానంగా చర్చ
- వివాదాల ప్రభావంపై నేతల సమీక్ష
- తదుపరి చర్యలపై సమాలోచనలు
- పాలన, శాఖల పనితీరుపైనా చర్చ

2

## పుతిన్‌తో జైశంకర్ భేటీ..

### ప్రధాని మోదీ 'పర్సనల్ మెసేజ్' అందజేత

- భారత్-రష్యా వాణిజ్యం ఈ ఏడాది పెరిగిందన్న పుతిన్
- త్వరలో జరిగే ఎస్‌సీవో సదస్సులో మోదీతో భేటీకి ఆసక్తి
- ఇంధనం, ఎరువులు, అణు శక్తి రంగాలపై కీలక చర్చలు



2

# 4 కోట్ల తెలంగాణ ప్రజలను కేంద్రం అవమానించింది

**- సీఎం రేవంత్**

- అమెరికా పర్యటనకు అనుమతిపై రేవంత్ తీవ్ర ఆగ్రహం
- ఇది ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమని వ్యాఖ్య
- విదేశాల్లో స్పందిస్తే దేశద్రోహి అనేవారని వెల్లడి
- అమెరికాకు తెలంగాణ అధికారులను పంపినట్లు ప్రకటన
- ఆక్స్‌ఫర్డ్‌తో తెలంగాణ ఒప్పందం చేసుకోనుందని వెల్లడి

**నేటి శుభోదయ, హైదరాబాద్ :** అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించడంపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది తనకు జరిగిన అవమానం కాదని.. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు జరిగిన అవమానమని అన్నారు. కేంద్రం తీరు ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని విమర్శించారు. బ్రిటన్ పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. బ్రిటన్ పర్యటనకు అనుమతించారని, కానీ అమెరికా పర్యటనకు మాత్రం అనుమతి ఇవ్వలేదన్నారు. తెలంగాణ రైజింగ్ విజన్‌తో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళుతున్నామని చెప్పారు. తన పర్యటనలో ఎలాంటి దాపరికం లేదని స్పష్టం చేశారు. ఏదైనా దాపరికం ఉందని విదేశాంగ శాఖ భావిస్తే అందుకు కారణాలను స్పష్టంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు. విదేశాల్లో ఉన్నప్పుడే ఈ అంశంపై స్పందిస్తే తనను దేశద్రోహి అంటారని రేవంత్ అన్నారు. అందుకే భారత్‌కు తిరిగొచ్చిన తర్వాత స్పందిస్తున్నానని చెప్పారు. తెలంగాణకు పెట్టుబడులు తీసు



కురావడమే తన పర్యటన ఉద్దేశమని తెలిపారు. అమెరికా పర్యటనకు తాను వెళ్లలేకపోయినా రాష్ట్ర అధికారులు అక్కడికి వెళ్లారని రేవంత్ చెప్పారు. పెట్టుబడులు, అంతర్జాతీయ సంస్థలతో సంబంధాల విషయంలో ప్రభుత్వం ముందుకు .....

2

## అనుకున్న దానికంటే ముందే జమిలి ఎన్నికలు..

- వేగంగా మారుతున్న సమీకరణాలు



- జమిలి ఎన్నికల దిశగా కేంద్రం కసరత్తులు
- 2029లోనే జమిలి ఎన్నికలు నిర్వహించే అవకాశాలు
- 99 శాతం మంది ప్రతిపాదనకు మద్దతిచ్చారన్న జేపీసీ ఛైర్మన్
- ముందుగా భావించిన 2034 కంటే ముందే నిర్వహణకు యోచన
- పార్లమెంటరీ కమిటీ సమావేశంలో పాల్గొన్న ప్రియాంక గాంధీ, చిదంబరం

**నేటి శుభోదయ, న్యూ ఢిల్లీ :** దేశవ్యాప్తంగా లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలన్న 'వన్ నేషన్ - వన్ ఎలక్షన్' ప్రతిపాదనపై కీలక పరిణామం చోటుచేసుకుంది. ముందుగా అంచనా వేసిన 2034 కంటే ఐదేళ్ల ముందే, అంటే 2029 సార్వత్రిక ఎన్నికల నాటికే జమిలి ఎన్నికలు నిర్వహించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ ప్రతిపాదనపై అధ్యయనం చేస్తున్న పార్లమెంటరీ జాయింట్ కమిటీ (జేపీసీ) ఛైర్మన్ పి.పి. చౌదరి ఈ మేరకు కీలక సంకేతాలిచ్చారు. వివిధ వర్గాల నుంచి ఈ ప్రతిపాదనకు అనూహ్యమైన మద్దతు లభిస్తోందని పి.పి. చౌదరి తెలిపారు. కమిటీ సంప్రదించిన ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలు, నిపుణులు, ఇతర భాగస్వామ్య వర్గాల్లో దాదాపు 99 శాతం మంది జమిలి ఎన్నికల ఆలోచనకు సానుకూలంగా స్పందించారని ఆయన వెల్లడించారు. ఈ బలమైన మద్దతే 2029 నాటికి దీనిని అమలు చేయాలనే ఆలోచనకు బలం చేకూరుస్తోందని కమిటీ వర్గాలు పేర్కొంటున్నాయి....

2

## నాపై నిఘా పెట్టారు..

సీఎం సోదరుడిపై ఎంపీ అర్వింద్ సంచలన ఆరోపణలు



- ముఖ్యమంత్రి సోదరుడి ఆదేశాలతో తనపై నిఘా పెట్టారని అర్వింద్ ఆరోపణ
- ఏసీపీ స్థాయి అధికారి తన కదలికలను పర్యవేక్షిస్తున్నారని వెల్లడి
- డీజీపీ సీవీ ఆనంద్‌ను ట్యాగ్ చేస్తూ ఎక్స్‌లో పోస్ట్
- పోలీసులు రాజ్యాంగానికా, సీఎం కుటుంబానికా జవాబుదారీ అని ప్రశ్న

2

## బీజేపీలో కొండా సురేఖ చేరికపై పార్టీదే నిర్ణయం: డీకే అరుణ

- కొండా సురేఖ చేరికపై పార్టీదే తుది నిర్ణయమన్న డీకే అరుణ
- పవన్ కుమార్ రెడ్డికి ఎమ్మెల్సీ టికెట్ కోరినట్లు వెల్లడి
- బీజేపీ ఎంపీలంతా కలిసే ఉన్నారని స్పష్టీకరణ
- ఆగస్టు సంక్షోభం కాంగ్రెస్‌కే ఉందంటూ విమర్శ

2



## తెలంగాణలో నేడు పాలిటెక్నిక్ కాలేజీల బంద్




- జీవో 97ను వ్యతిరేకిస్తూ ఏబీవీపీ ఆందోళన
- రేపు రాష్ట్రవ్యాప్తంగా పాలిటెక్నిక్ కాలేజీల బంద్‌కు పిలుపు
- జీవోను వెంటనే ఉపసంహరించుకో-వాలని డిమాండ్

2

## వైద్యుల నిర్లక్ష్యంతో మహిళ మృతి బంధువుల ఆందోళన

- తుకారాంగేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన
- ప్రైవేట్ హాస్పిటల్ అద్దాలు పగులగొట్టి, రోడ్డు పై బైఠాయింపు
- ఉద్రిక్తంగా మారిన పరిస్థితులు
- పెద్ద ఎత్తున మోహరించిన పోలీసులు
- మృతురాలి భర్త ఫిర్యాదుతో కేసు నమోదు
- పోస్ట్ మార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్ కు తరలింపు

2



# అనుకున్న దానికంటే ముందే జమిలి ఎన్నికలు..

## - వేగంగా మారుతున్న సమీకరణాలు




**మొదటిపేజీ తరువాయి..** ఇటీవల జరిగిన జేపీసీ సమావేశానికి కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ, సీనియర్ నేత పి. చిదంబరం, ఎన్సీపీ ఎంపీ సుప్రియా సూలే, తృణమూల్ కాంగ్రెస్ నాయకురాలు సాగరికా ఘోష్ వంటి ప్రతిపక్ష సభ్యులు హాజరయ్యారు. జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాలు, దానివల్ల ఎదురయ్యే సవాళ్లపై వారు తమ అభిప్రాయాలను, అభ్యంతరాలను కమిటీ ముందుంచారు. అయితే, జమిలి ఎన్నికల అమలు అంత సులభం కాదు. దీనికోసం రాజ్యాంగంలోని పలు అధికరణలను సవరించాల్సి ఉంటుంది. పార్లమెంట్ ఉభయ సభలతో పాటు, కనీసం సగం రాష్ట్రాల అసెంబ్లీల ఆమోదం కూడా అవసరం. ప్రస్తుతం వేర్వేరు సమయాల్లో ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల అసెంబ్లీల పదవీకాలాన్ని కొన్నింటికి తగ్గించడం, మరికొన్నింటికి పెంచడం వంటి క్లిష్టమైన ప్రక్రియను చేపట్టాల్సి ఉంటుంది. ఈ విధానం సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలిగిస్తుందని, ప్రాంతీయ పార్టీల ప్రాధాన్యతను తగ్గిస్తుందని పలు ప్రతిపక్ష పార్టీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అయినప్పటికీ, ప్రభుత్వం ఈ దిశగా వేగంగా అడుగులు వేస్తుండటంతో రాజకీయ వర్గాల్లో చర్చ తీవ్రతరమైంది.

## సారంపల్లి మృతి పట్ల కేసీఆర్ సంతాపం

**మొదటిపేజీ తరువాయి..** అఖిలభారత రైతు సంఘం నేత, కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకుడు సారంపల్లి మల్లారెడ్డి కన్నుమూసిన సంగతి తెలిసిందే. ఆయన మృతి పట్ల బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సారంపల్లి మల్లారెడ్డి తన జీవితకాలమంతా రైతాంగ సమస్యల పరిష్కారం కోసం, వ్యవసాయ రంగం అభివృద్ధి కోసం నిబద్ధతతో పోరాటం చేసిన గొప్ప రైతు ఉద్యమ నాయకుడని కేసీఆర్ కొనియాడారు. ఆయన మరణం భారత రైతాంగ పోరాటాలకు తీరని లోటని పేర్కొన్నారు. మల్లారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

### 4 కోట్ల తెలంగాణ ప్రజలను

## కేంద్రం అవమానించింది

**మొదటిపేజీ తరువాయి..** సాగుతోందన్నారు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీతో ఒప్పందం చేసుకోబోతున్నామని తెలిపారు. గుజరాత్ సీఎంకు విదేశీ పర్యటనలకు అనుమతులు ఇస్తున్నారని రేవంత్ అన్నారు. తెలంగాణ సీఎంకు మాత్రం ఎందుకు అనుమతి ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఇది వివక్షకు నిదర్శనమని ఆరోపించారు. గుజరాత్ గుత్తాధిపత్యానికి ఇదే ఉదాహరణ అని వ్యాఖ్యానించారు. తెలంగాణకు పెట్టుబడులు తీసుకు రావడాన్ని అడ్డుకోవడమే కేంద్రం నిర్ణయం ఉద్దేశమని రేవంత్ విమర్శించారు. తెలంగాణ బీజేపీ ఎంపీలు గుజరాత్‌కు మద్దతు ఇస్తున్నారా అని ప్రశ్నించారు. తెలంగాణ అభివృద్ధి బీజేపీ ఎంపీలకు అవసరం లేదా అని నిలదీశారు.

## రేవంత్‌తో భట్టి అత్యవసర భేటీ..

### కొండా సురేఖ అంశంపైనే ప్రధాన చర్చ?

**మొదటిపేజీ తరువాయి..** తెలంగాణ రాజకీయాల్లో వరుస పరిణామాల వేళ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అత్యవసరంగా సమావేశమయ్యారు. తాజా రాజకీయ పరిణామాలతో పాటు మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు, వాటి తర్వాత చోటుచేసుకున్న పరిణామాలపై ప్రధానంగా చర్చించినట్లు సమాచారం. కొన్ని రోజులుగా వివాదాస్పద అంశాలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారుతున్నాయి. ఈ వ్యవహారాలు కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠపై చూపుతున్న ప్రభావంపైనా ఇరువురు నేతలు చర్చించినట్లు తెలుస్తోంది. కొండా సురేఖ అంశంలో ప్రభుత్వం తీసుకోవాల్సిన తదుపరి చర్యలపై ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి సమాలోచనలు చేసినట్లు సమాచారం. ఈ వ్యవహారానికి ఎలా ముగింపు పలకాలి? పార్టీపై ప్రభావం పడకుండా ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలి? అనే అంశాలపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో పాలనాపరమైన అంశాలు, వివిధ శాఖల పనితీరుపైనా సమావేశంలో చర్చించినట్లు సమాచారం. రాబోయే రోజుల్లో ప్రభుత్వం అనుసరించాల్సిన రాజకీయ వ్యూహంపైనా ఇరువురు నేతలు చర్చించినట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి భేటీకి ప్రాధాన్యం ఏర్పడటంతో కాంగ్రెస్ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. సమావేశం తర్వాత ఎలాంటి నిర్ణయాలు వెలువడతాయన్న దానిపై ఆసక్తి నెలకొంది.

# పుతిన్‌తో జైశంకర్ భేటీ..

## - ప్రధాని మోదీ 'పర్సనల్ మెసేజ్' అందజేత

**మొదటిపేజీ తరువాయి..** భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ సోమవారం మాస్కోలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పంపిన 'వ్యక్తిగత సందేశాన్ని' ఆయన పుతిన్‌కు అందజేశారు. అయితే ఆ 'పర్సనల్ మెసేజ్'లో ఏముందన్నది ఆయన వెల్లడించలేదు. ఈ సమావేశంలో ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలతో పాటు అంతర్జాతీయ పరిణామాలపై ఇరువురు నేతలు లోతుగా చర్చించారు. భారత్-రష్యా మధ్య వాణిజ్యం, ఆర్థిక, శాస్త్ర సాంకేతిక, సాంస్కృతిక సహకారంపై జరిగిన 27వ అంతర్-ప్రభుత్వ కమిషన్ (IRIGC-TEC) సమావేశం వివరాలను జైశంకర్, ఈ సందర్భంగా పుతిన్‌కు వివరించారు. రష్యా ఉప ప్రధాని డెనిస్ మాంటురోవ్‌తో కలిసి జైశంకర్ ఈ సమావేశానికి సంయుక్తంగా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పుతిన్ మాట్లాడుతూ, భారత్-రష్యా మధ్య చిరకాలంగా అత్యంత దృఢమైన సంబంధాలు కొనసాగుతున్నాయని ప్రశంసించారు. గతేడాది స్వల్పంగా తగ్గిన ద్వైపాక్షిక వాణిజ్యం, ఈ ఏడాది తిరిగి వృద్ధి పథంలోకి రావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ప్రత్యేక శ్రద్ధ వహించడం వల్లే ఇది సాధ్యమైందని పుతిన్ పేర్కొన్నారు. తన తరపున ప్రధాని మోదీకి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేయాలని జైశంకర్‌ను కోరారు. త్వరలో జరగనున్న షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) సదస్సు సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు పుతిన్ వెల్లడించారు. ఈ భేటీలో ఇంధన రంగం, భారత రైతులకు ఎరువుల సరఫరా, అణుశక్తితో పాటు హై-టెక్ రంగాలలో సహకారాన్ని పెంపొందించుకోవడంపై ప్రధానంగా చర్చించారు.

## బీజేపీలో కొండా సురేఖ చేరికపై పార్టీదే నిర్ణయం : డీకే అరుణ

**మొదటిపేజీ తరువాయి..** తెలంగాణ రాజకీయాల్లో మంత్రి కొండా సురేఖ భవిష్యత్‌పై చర్చ జరుగుతున్న వేళ, ఆమె బీజేపీలో చేరతారన్న ఊహాగానాలపై ఎంపీ డీకే అరుణ కీలక వ్యాఖ్యలు చేశారు. కొండా సురేఖను పార్టీలోకి తీసుకోవాలా? వద్దా? అనేది బీజేపీ నిర్ణయిస్తుందని స్పష్టం చేశారు. ఇవాళ మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడిన డీకే అరుణ పలు అంశాలపై స్పందించారు. ఈసారి మహబూబ్‌నగర్ స్థానికులకే ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు. అన్ని ఎన్నికల్లో పనిచేసిన పవన్‌కుమార్‌రెడ్డికి టికెట్ ఇవ్వాలని పార్టీని కోరినట్లు చెప్పారు. బీజేపీ జాతీయ నూతన కమిటీపై స్పందిస్తూ, ఒక బాధ్యత నుంచి తొలగిస్తే అంతకంటే మంచి బాధ్యత ఇస్తారేమోనని వ్యాఖ్యానించారు. బండి సంజయ్ మంత్రి అయిన తర్వాత పార్టీ బాధ్యతలు ఉండవని, తాను ఎంపీ అయిన తర్వాత సమయం లేక కర్ణాటక ఇన్‌ఛార్జి బాధ్యతలను వదిలేశానని తెలిపారు. తెలంగాణ బీజేపీ ఎంపీలందరూ ఐక్యంగానే ఉన్నారని డీకే అరుణ స్పష్టం చేశారు. ఆగస్టు సంక్షోభం కాంగ్రెస్‌కే ఉందని, ఎవరిని గద్దె దించి ఎవరిని నియమిస్తారో చూడాలని వ్యాఖ్యానించారు. రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటనపై ఆంక్షల అంశంపైనా ఆమె స్పందించారు. రేవంత్‌రెడ్డికి అన్ని విషయాలు తెలుసని, పాస్‌పోర్టుకు కూడా క్లియరెన్స్ అవసరమని పేర్కొన్నారు.

## నాపై నిఘా పెట్టారు..

### సీఎం సోదరుడిపై ఎంపీ అర్వింద్ సంచలన ఆరోపణలు

**మొదటిపేజీ తరువాయి..** నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ సోమవారం తెలంగాణ ప్రభుత్వం, పోలీసు యంత్రాంగంపై సంచలన ఆరోపణలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడి ఆదేశాల మేరకు, ఒక ఏసీపీ స్థాయి అధికారి తన కదలికలపై నిఘా ఉంచినట్లు ఆయన ఆరోపించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్‌ను ఉద్దేశించి ఆయన ఒక పోస్ట్ చేశారు. "డీజీపీ సీవీ ఆనంద్ గారూ, మీరు నాకు దశాబ్దాలుగా తెలుసు. మిమ్మల్ని ఎప్పుడూ ఒక సమర్థవంతమైన అధికారిగానే పరిగణించాను. అయితే, ముఖ్యమంత్రి సోదరుడి ఆదేశాల మేరకు ఒక ఏసీపీ స్థాయి అధికారికి నా కదలికలను పర్యవేక్షించే బాధ్యతను అప్పగించినట్లు నా దృష్టికి వచ్చింది" అని అర్వింద్ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన పోలీసుల పనితీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "తెలంగాణ పోలీసులు రాజ్యాంగానికి, చట్టబద్ధమైన అధికార యంత్రాంగానికి లోబడి పని చేస్తారా? లేక ముఖ్యమంత్రి కుటుంబ సభ్యుల ఆదేశాల మేరకు నడుచుకుంటారా? అనేది ఇక్కడ ఉత్పన్నమవుతున్న ప్రాథమిక ప్రశ్న" అని ఆయన నిలదీశారు. పోలీసులు కేవలం చట్టానికి మాత్రమే జవాబుదారీగా ఉండాలని, ఏ రాజకీయ కుటుంబానికీ కాదని తాను ఆశిస్తున్నట్లు అర్వింద్ స్పష్టం చేశారు.

## వైద్యుల నిర్లక్ష్యంతో మహిళ మృతి బంధువుల ఆందోళన

**మొదటిపేజీ తరువాయి..** సికింద్రాబాద్ జిల్లా నేటి శుభోదయ ప్రతినిధి : వైద్యుల నిర్లక్ష్యం కారణంగా మహిళ మృతి చెందిందని కుటుంబ సభ్యులు, బంధువులు హాస్పిటల్ అద్దాలు పగలగొట్టి రోడ్డుపై బైఠాయించి పెద్ద ఎత్తున ధర్నా చేసిన ఘటన సికింద్రాబాద్ తుకారాంగేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మారేడ్ పల్లి బృందావన్ హాస్పిటల వద్ద సోమవారం చోటు చేసుకుంది. ఆదివారం రాత్రి హాస్పిటల్ లో చేరిన మహిళకు సోమవారం ఉదయం జరిగిన శస్త్ర చికిత్సలో తీవ్ర రక్త స్రావంతో మహిళ మహిళ మృతి చెందింది. మృతురాలి భర్త వికాస్ మాట్లాడుతూ సంతాన ప్రాప్తి చికిత్స కోసం గత సంవత్సరం నుండి బృందావన్ హాస్పిటల్ కు రావడం జరుగుతుందని తెలిపారు. కడుపులో శిష్ట్ ఉందని దానిని లాప్రోస్కోపిక్ ద్వారా తొలగిస్తామని చెప్పారని, అందులో భాగంగా సోమవారం ఉదయం 7.30గంటలకు శస్త్ర




చికిత్స చేస్తామంటే మేము మా నివాసం కాచిగూడ నుండి అంతదూరం రావడానికి ఇబ్బందులు అవుతాయని ఆదివారం రాత్రి వచ్చి చేరడం జరిగింద న్నారు. సోమవారం ఉదయం 8.30గంటల ప్రాంతంలో శస్త్ర చికిత్స చేసిన వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే తన భార్య దివ్య మృతి చెందిందని ఆరోపించారు. లాప్రోస్కోపిక్ చేస్తుంటే బ్లాడర్ నుండి రక్తస్రావం ఎక్కువగా అవుతుందని రక్తం కావాలని 8 యూనిట్ల రక్తం తమతో ఇప్పించారని చనిపోయిన తరువాత కూడా చెప్పకుండా తత్సారం చేస్తూ కాలయాపన చేసారని, శస్త్ర చికిత్స ముగిసిన తరువాత చనిపోయిన రోగికి కనీసం కుట్లు కూడా వేయలేదని అక్కడి నుండి పారి పోయారని డా గీతాంజలి వచ్చి తమకు తప్పు జరిగిందని రాతపూర్వకంగా ఇస్తేనే ధర్నాను విరమిస్తామని స్పష్టం చేశారు. ఆందోళనకారులు ఆక్రోశంతో హాస్పిటల్ లోని ఉపకరణాలు, అద్దాలు పగులగొట్టడంతో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. పెద్ద ఎత్తున పోలీసులు చేరుకొని పరిస్థితి చేతులు దాటకుండా విశ్వప్రయత్నాలు చేశారు. ఏసీపీ యాదగిరి రెడ్డి ఆధ్వర్యంలో తుకారాంగేట్, మారేడ్ పల్లి, గోపాలపురం, మార్కెట్ పోలీస్ స్టేషన్ల ఎస్ హెచ్ ఓలతో పాటు సిబ్బంది బందోబస్తును ఏర్పటు చేశారు.



మెడికల్ ట్రీట్మెంట్ జరిగిన పొరపాటు కారణంగా మరణించినట్లు వైద్యులు రాసి ఇచ్చినట్లు బంధువులు తెలిపారు. చివరకు తన భార్య వైద్యులు గీతాంజలి, శ్రీకాంత్ నిర్లక్ష్య వైద్యం కారణంగానే మృతి చెందిందని వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని పిర్యాదు చేసారు.వారి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏసీపీ యాదగిరి రెడ్డి తెలిపారు. మృత దేహాన్ని వైద్య పరీక్షల నిమిత్తం గాంధీ హాస్పిటల్ కు తరలించారు.

## తెలంగాణలో నేడు పాలిటెక్నిక్ కాలేజీల బంద్

**మొదటిపేజీ తరువాయి..** తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 97పై అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ఈ జీవోను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, రేపు (మంగళవారం) రాష్ట్రవ్యాప్త పాలిటెక్నిక్ కళాశాలల బంద్‌కు పిలుపునిచ్చింది. పాలిటెక్నిక్ కళాశాలలను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి అనుసంధానిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో 97ను ఏబీవీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను బలోపేతం చేయాల్సింది పోయి, ఈ నిర్ణయం ద్వారా వాటిని ప్రైవేటీకరించే కుట్ర జరుగుతోందని ఆరోపించింది. ఈ నూతన విధానం వల్ల పాలిటెక్నిక్ విద్యార్థులు బీటెక్‌లో లాటరల్ ఎంట్రీ ద్వారా ప్రవేశం పొందే అవకాశాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే ఈ జీవోను ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్ణయానికి నిరసనగా రేపు చేపట్టనున్న బంద్‌ను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఏబీవీపీ విద్యార్థులకు పిలుపు నిచ్చింది.

# ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

## : తెలంగాణ ఉద్యోగుల జేఏసీ (టిజిఈజేఏసి) ఖమ్మం జిల్లా శాఖ



**ఖమ్మం, ఆగస్టు 24, నేటి శుభోదయ :** తెలంగాణ రాష్ట్రంలోని 13.31 లక్షల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, గెజిటెడ్ అధికారులు, పెన్షనర్లు, అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగుల సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టిజిఈజేఏసి) ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు.టిజిఈజేఏసి ఖమ్మం జిల్లా ఛైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు (టిఎన్జీఓస్ జిల్లా అధ్యక్షులు ), కన్వీనర్ కొంగర వెంకటేశ్వర్లు (టిజిఓస్ జిల్లా అధ్యక్షులు ) నాయకత్వంలో ఉద్యోగ సంఘాల నాయకులు కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను కలసి నోటీసు అందించారు.ముఖ్యమైన అయిదు ప్రధాన డిమాండ్ పరిష్కారం చేయాలని కోరారు. 2వ పిఆర్‌సి (రెండో పిఆర్ సి) : 2వ పిఆర్‌సి నివేదికను 30-09-2026 లోపు వెంటనే తెప్పించి అమలు చేయాలి. డిఏ ల విడుదల: పెండింగ్‌లో ఉన్న 6 కరువు భత్యం (డిఏ) లను వెంటనే విడుదల చేయాలి. ఈహెచ్‌ఎస్ పథకం: ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈహెచ్‌ఎస్ ) ను సమర్థవంతంగా అమలు చేయాలి. పెండింగ్ బిల్లుల చెల్లింపు: అన్ని రకాల పెండింగ్ బిల్లులను చెల్లించేందుకు నెలకు రూ 2,000 కోట్ల చొప్పున నిధులు విడుదల చేయాలి. ఓపిఎస్ పునరుద్ధరణ: సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని (ఓపిఎస్) తక్షణమే అమలు చేయాలి.దశలవారీ ఆందోళన కార్యక్రమాలు:ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యోగ వర్గాల ఒత్తిడి మేరకు దశలవారీగా పోరాటం తీవ్రతరం చేస్తామని నాయకులు తెలిపారు. మొదటి విడత (27-08-2026): జిల్లా కేంద్రాలలోని కలెక్టరేట్ / ఐడిఓసి లతో పాటు హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్, సచివాలయం, ఆయా శాఖల అధిపతుల కార్యాలయాల వద్ద ఉద్యోగులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి శాంతియుతంగా "మహాధర్నా / నిరసన" ప్రదర్శన నిర్వహిస్తారు. మలి విడత (10-09-2026): ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన రాకపోతే 10-09-2026న "ఛలో హైదరాబాద్" కార్యక్రమాన్ని చేపడతామని నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో టిజిఈజేఏసి ప్రతినిధులు రెవిన్యూ అసోసియేషన్ సునీల్ రెడ్డి పంచాయతీ రాజ్ అసోసియేషన్ రాజేష్, నాల్గవ తరగతి ఉద్యోగ సంఘ నాయకులు బిక్కు, వెంకటరమణ, టిఎన్జీఓస్ నాయకులు ఎర్రా రమేష్, తాళ్లూరి శ్రీకాంత్,, ఏలూరి కోణార్, అస్లాం, రుక్మారావు వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# యూరియా సమస్యపై ప్రజావాణిలో కిసాన్ మోర్చా ఫిర్యాదు

## -రిటైలర్ ఆన్‌లైన్ స్టాక్ అప్‌డేట్‌పై విచారణకు డిమాండ్



**నిజామాబాద్ రూరల్ సిరికొండ , ఆగస్టు 24 , నేటి శుభోదయ :** సిరికొండ మండలంలో యూరియా కోసం రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, రిటైలర్ యూరియా స్టాక్‌ను ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేస్తున్న విధానంపై సిరికొండ మండలం కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఈరోజు MPDO కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేయడం జరిగింది.యూరియా స్టాక్‌ను అర్ధరాత్రి సమయంలో ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయడం, రైతులకు ముందస్తు సమాచారం అందకపోవడం వంటి అంశాలపై అధికారులు సమగ్రంగా విచారణ చేపట్టాలని కిసాన్ మోర్చా నాయకులు డిమాండ్ చేశారు.యూరియా స్టాక్ అప్‌డేట్‌కు నిర్దిష్ట సమయం కేటాయించి, రైతులందరికీ సమానంగా సమాచారం అందేలా పారదర్శక విధానం అమలు చేయాలని కోరారు. రిటైలర్ వద్ద ఉన్న అసలు స్టాక్, ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేసిన స్టాక్, విక్రయ వివరాలు మరియు సమయాలను అధికారులు పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతున్న సమయంలో కొంతమందికి మాత్రమే ముందస్తు సమాచారం అందే పరిస్థితి ఉండకూడదని, ప్రతి రైతుకు సమానంగా యూరియా అందాలని కిసాన్ మోర్చా నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బి జె పి జిల్లా ఉపాధ్యక్షులు నక్క రాజేశ్వర్ మరియు సిరికొండ మండలం బీజేపీ నాయకులు, కార్యకర్తలు, కిసాన్ మోర్చా నాయకులు మరియు రైతులు పాల్గొని రైతుల సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ప్రజావాణిలో అందజేసిన ఫిర్యాదుపై అధికారులు వెంటనే స్పందించి, సమస్యను పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలని బీజేపీ–కిసాన్ మోర్చా డిమాండ్ చేసింది.

# ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

## : జిల్లా కలెక్టర్ దీపక్ తివారి




**వికారాబాద్, ఆగస్టు 24, నేటి శుభోదయ :** వికారాబాద్ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులను ఎట్టి పరిస్థితుల్లోనూ పెండింగ్‌లో ఉంచకుండా పారదర్శకంగా, వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ హాలులో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని బాధితుల నుంచి వినతులను స్వీకరించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని, అధికారులు ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి అర్హత మేరకు తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 109 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. అందులో ప్రధానంగా పింఛన్లు, భూ సమస్యలు, ఇందిరమ్మ ఇళ్లు మరియు ఇతర శాఖలకు సంబంధించిన దరఖాస్తులు ఉన్నాయి. ప్రజల నుంచి అందిన వినతులను వెంటనే సంబంధిత శాఖాధికారులకు పంపిస్తూ, నిర్దేశిత కాలపరిమితి లోగా వాటిని పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. వివిధ శాఖల వారీగా పెండింగ్‌లో ఉన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.పాలనను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ప్రతి సోమవారం మండల స్థాయిలోని ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. మండలాల్లోని ప్రజలు తమ స్థానిక సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం జరిగే ఈ కార్యక్రమానికి హాజరై సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లోకల్ బాడీ అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకటాచారి, జడ్పీ సీఈఓ సుధీర్, డిఆర్ఓ స్వర్ణ లత, డిఆర్డిఓ శ్రీనివాస్ తో పాటు పలు శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# సిరికొండ ఎస్ టి బాలుర ఆశ్రమ పాఠశాలలో ఎంఈఓ తనిఖీ






**నిజామాబాద్ రూరల్ సిరికొండ, ఆగస్టు 24, నేటి శుభోదయ :** సిరికొండ మండలంలోని ప్రభుత్వ ఎస్ టి బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఎంఈఓ రాములు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల హాజరు, వసతులు, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను ఆయన పరిశీలించారు.పాఠశాలలో మొత్తం 279 మంది విద్యార్థులకు గాను 200 మంది హాజరుకాగా, 79 మంది గైర్హాజరైనట్లు తనిఖీ నివేదికలో నమోదైంది. అనంతరం విద్యార్థులకు అందిస్తున్న భోజనం, వంటగది నిర్వహణ, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల పరిస్థితి, పరిసరాల పరిశుభ్రత, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను ఎంఈఓ రాములు పరిశీలించారు.విద్యార్థులకు నాణ్యమైన భోజనం, పరిశుభ్రమైన తాగునీరు, మెరుగైన వసతులు అందేలా చర్యలు తీసుకోవాలని పాఠశాల సిబ్బందికి సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, విద్యా ప్రమాణాలు, పాఠశాల పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు.

# ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తిని కాపాడిన కానిస్టేబుల్



**నిజామాబాద్ రూరల్ ధర్పల్లి , ఆగస్టు 24, నేటి శుభోదయ :** ధర్పల్లి మండల కేంద్రంలో కుటుంబ కలహాల కారణంగా జీవితంపై విరక్తి చెంది చెరువులో దూకి ఆత్మహత్యకు ప్రయత్నించిన వ్యక్తిని ధర్పల్లి పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ నరేందర్ సమయస్ఫూర్తితో స్పందించి కాపాడారు.ఎనట◌ీఆర్ కాలనీకి చెందిన మందుల గణేష్ సోమవారం ఉదయం చెరువులో దూకి ఆత్మహత్యకు ప్రయత్నించాడు. ఈ విషయంపై 100 డయల్‌కు సమాచారం అందడంతో పోలీసులు వెంటనే స్పందించారు. సమాచారం అందుకున్న కానిస్టేబుల్ నరేందర్ వెళ్లి కాపాడారు

# ధర్పల్లి గ్రామంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి కమిటీ ఏర్పాటు





**నిజామాబాద్ రూరల్ ధర్పల్లి, ఆగస్టు 24, నేటి శుభోదయ** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (MRPS) ధర్పల్లి గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు. మండలం ఇన్‌చార్జ్ నక్క రాజేందర్ అధ్యక్షతన, రూరల్ ఇన్‌చార్జ్ గందమాల నాగ భూష ణ ం ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ స ంద ర ్భంగా నాయకులు మాట్లాడుతూ.. మాదిగల హక్కులు, సామాజిక న్యాయం, రిజర్వేషన్ల సాధన కోసం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నిరంతరం కృషి చేస్తోందన్నారు. గ్రామస్థాయిలో సమితిని మరింత బలోపేతం చేసి, మాదిగల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కమిటీ సభ్యులు సమష్టిగా పనిచేయాలని సూచించారు.ధర్పల్లి గ్రామ కమిటీలో అధ్యక్షులు, అధికార ప్రతినిధి, ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షులు, కోశాధికారి, కార్యదర్శులు, సహాయ కార్యదర్శులు తదితర బాధ్యతలను సభ్యులకు అప్పగించారు. నూతనంగా ఎంపికైన కమిటీ సభ్యులు సమితి ఆశయాల సాధనకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెడ్డు శంకర్ మాదిగ, పూసిన భాస్కర్ మాదిగ, ఒడ్డెటి సుమన్ మాదిగ, సాయికుమార్ మాదిగ,మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు, కార్యకర్తలు, నూతన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## చౌలపల్లిలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక



**కేశంపేట, ఆగస్టు 24, నేటి శుభోదయ :** కేశంపేట మండలం చౌలపల్లి గ్రామంలో సోమవారం ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ చిర్ర శ్రీను మాదిగ ముఖ్య అతిథిగా హాజరై, నూతన గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు. గ్రామంలో ఎమ్మార్పీఎస్ కార్యకలాపాలను మరింత బలోపేతం చేయడంతో పాటు, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు సూచించారు.నూతన గ్రామ కమిటీ అధ్యక్షుడిగా బచ్చలకూర లక్ష్మయ్య, ఉపాధ్యక్షుడిగా బి. మహేష్ ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శులుగా జై కృష్ణయ్య, జి. సాయికుమార్ బాధ్యతలు స్వీకరించారు. అధికార ప్రతినిధిగా బి. రమేష్‌ను ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులను ఎమ్మార్పీఎస్ నాయకులు అభినందించారు.ఈ సందర్భంగా చిర్ర శ్రీను మాదిగ మాట్లాడుతూ, గ్రామస్థాయిలో ఎమ్మార్పీఎస్‌ను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అణగారిన వర్గాల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని నూతన కమిటీకి సూచించారు.కమిటీ ఎన్నిక కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధి, సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.

## హైదరాబాద్ చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డికి స్వాగతం పలికిన నర్కుడ గ్రామ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్



**రాజేంద్ర నగర్, ఆగస్టు 24, నేటి శుభోదయ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లండన్ పర్యటనను విజయవంతంగా ముగించుకొని హైదరాబాద్ చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ సి లాజ్ ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణు గోపాల్ ప్రభుత్వ పెద్దలతో కలిసి స్వాగతం పలికిన నర్కుడ గ్రామ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ తెలిపారు.ముఖ్య మంత్రి హైదరాబాదును అంతర్జాతీయ నాలెడ్జ్ హబ్ గా మార్చడమే లక్ష్యంగా లండన్ లోని ప్రతిష్టాత్మక ఆక్స్ ఫర్డ్ కేంబ్రిడ్జ్ వంటి ప్రముఖ విశ్వవిద్యాలయాల ప్రపంచ స్థాయి విద్య పరిశోధన ఆవిష్కరణలకు హైదరాబాద్ ను కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా మరో ముందడుగు వేయడం జరుగుతుందన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం



**కేశంపేట, ఆగస్టు 24,నేటి శుభోదయ :** కేశంపేట మండలం నిర్దవెల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన నూతన ఇందిరమ్మ ఇంటిని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనుమగల్ల రమేష్, గ్రామ సర్పంచ్ భాస్కర్ గౌడ్ ప్రారంభించారు. ఎన్నో సంవత్సరాలుగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్న బైండ్ల పెంటమ్మ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అనుమగల్ల రమేష్ మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అర్హులైన నిరుపేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు కృషి చేస్తున్నారని తెలిపారు.నిర్దవెల్లి గ్రామంలోని అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని సర్పంచ్ భాస్కర్ గౌడ్ తెలిపారు. గ్రామ అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి తమ కుటుంబానికి సొంతింటి కలను నిజం చేసిన సీఎం రేవంత్ రెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు లబ్ధిదారు కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కోడిగంటి నాగరాజు, సిలివేరు చంద్రయ్య, వెంకటమ్మ మల్లయ్య, గ్రామ కార్యదర్శి విజయ్‌కుమార్, కారోబార్ శివకుమార్, కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజలు, లబ్ధిదారు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఉద్యోగులు సాలరీ బ్యాంక్ అకౌంట్ ద్వారా లభించే ప్రయోజనాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి : అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

- **సాలరీ అకౌంట్ ద్వారా లభించే భీమా, బ్యాంకింగ్ ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలి**
- **సహజ మరణానికి రూ.10 లక్షలు, ప్రమాదవశాత్తు మరణానికి రూ.1 కోటి, విమాన ప్రమాదానికి రూ.1.60 కోట్ల వరకు భీమా రక్షణ**
- **శాశ్వత పూర్తి వైకల్యానికి రూ.1 కోటి, పాక్షిక వైకల్యానికి రూ.80 లక్షల వరకు భీమా కవరేజ్**
- **ప్రతి ఉద్యోగి తన ఎస్‌బీఐ ఖాతాను ఎస్జీఎస్పి ఖాతాగా కొనసాగుతోందో లేదో పరిశీలించుకోవాలి**
- **శాలరీ అకౌంట్ లాభాలపై నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్లు**





**ఖమ్మం, ఆగస్టు 24,, నేటి శుభోదయ :** ప్రభుత్వ ఉద్యోగులకు సాలరీ బ్యాంక్ అకౌంట్ ద్వారా అందుతున్న భీమా, బ్యాంకింగ్ తదితర ప్రయోజనాలపై ప్రతి ఉద్యోగి పూర్తి అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ సూచించారు. సోమవారం ప్రజావాణి అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉద్యోగులకు సాలరీ అకౌంట్ ప్రయోజనాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి పాల్గొన్నారు.అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల బ్యాంకులతో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందం ద్వారా ఉద్యోగుల సాలరీ అకౌంట్ లకు భీమా ప్రయోజనాలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ఉద్యోగి విధి నిర్వహణలో ఉండగా సహజ మరణం సంభవిస్తే రూ.10 లక్షల వరకు, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.1 కోటి వరకు, విమాన ప్రమాదంలో మరణిస్తే రూ.1.60 కోట్ల వరకు భీమా రక్షణ లభిస్తుందని తెలిపారు. శాశ్వత పూర్తి వైకల్యానికి రూ.1 కోటి వరకు, శాశ్వత పాక్షిక వైకల్యానికి రూ.80 లక్షల వరకు భీమా కవరేజ్ అందుబాటులో ఉందని వివరించారు.స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందిస్తున్న స్టేట్ గవర్నమెంట్ శాలరీ ప్యాకేజీ (ఎస్జిఎస్పి) లో ఉద్యోగుల నికర నెలవారీ వేతనం ఆధారంగా రోడియం, ప్లాటినం, డైమండ్, గోల్డ్, సిల్వర్ అనే ఐదు కేటగిరీలు ఉన్నాయని తెలిపారు. రూ.2 లక్షలకు పైగా వేతనం పొందే వారికి రోడియం, రూ.1 లక్ష నుంచి రూ.2 లక్షల వరకు ప్లాటినం, రూ.50 వేల నుంచి రూ.1 లక్ష వరకు డైమండ్, రూ.25 వేల నుంచి రూ.50 వేల వరకు గోల్డ్, రూ.10 వేల నుంచి రూ.25 వేల వరకు వేతనం పొందే వారికి సిల్వర్ కేటగిరీలు వర్తిస్తాయని వివరించారు.--- ఉన్నత విద్య, బాలిక వివాహ ప్రయోజనాలు సాలరీ అకౌంట్ ద్వారా ఉన్నత విద్యకు రూ.10 లక్షల వరకు, బాలిక వివాహానికి రూ.10 లక్షల వరకు ప్రయోజనం అందుబాటులో ఉందని తెలిపారు. బాలిక వివాహ ప్రయోజనం 18 నుంచి 25 సంవత్సరాల వయస్సు గల గరిష్టంగా ఇద్దరు బాలికలకు వర్తిస్తుందని వివరించారు.బ్యాంకింగ్ సౌకర్యాల్లో భాగంగా లాకర్ ఛార్జీలపై 50 శాతం రాయితీ, ఎస్‌బీఐ ఏటీఎంలలో అపరిమిత ఉచిత లావాదేవీలు, నెలకు 25 లీవుల మల్టీ-సిటీ చెక్‌బుక్, రూ.50 వేల థ్రెషోల్డ్‌తో ఆటో స్వీప్ సదుపాయం, నిర్దిష్ట సేవలపై ఉచిత ఛార్జీలు, డీడీ/ఆర్‌టీజీఎస్/నెఫ్ట్ ద్వారా నాలుగు రెమిటెన్స్‌ల వంటి ప్రయోజనాలు ఉన్నాయని వివరించారు.రూపే డెబిట్ కార్డు ద్వారా అర్హత కలిగిన ఉద్యోగులకు దేశీయ విమానాశ్రయ లాంజ్ సదుపాయం, అంతర్జాతీయ లాంజ్ సదుపాయం, మేక్‌మై ట్రిప్‌పై 10 శాతం రాయితీ, వార్షిక ఆరోగ్య పరీక్ష, అర్హత కలిగిన ఉన్నత కేటగిరీ కార్డులకు ఒక సంవత్సరం అమెజాన్ ప్రైమ్ సబ్‌స్క్రిప్షన్ వంటి అదనపు ప్రయోజనాలు అందుబాటు లో ఉన్నాయని తెలిపారు. కార్డు ద్వారా రూ.10 లక్షల వరకు వ్యక్తిగత ప్రమాద, వైకల్య బీమా, రూ.1 కోటి వరకు విమాన ప్రమాద బీమా కూడా లభిస్తుందని వివరించారు.ఉద్యోగుల కుటుంబ సభ్యులకు కూడా ప్రయోజనాలు కల్పించే రిష్తే అకౌంట్ సూట్ క్రింద గరిష్టంగా నాలుగు ప్రత్యేక కుటుంబ ఖాతాలు తెరవవచ్చని తెలిపారు. ప్రతి ఖాతాకు ఉచిత డెబిట్ కార్డు, లాకర్ అద్దెలో 10 శాతం రాయితీ, ప్రతి వయోజన కుటుంబ సభ్యునికి రూ.5 లక్షల వ్యక్తిగత ప్రమాద బీమా వంటి ప్రయోజనాలు ఉన్నాయని వివరించారు.--- ప్రతి ఉద్యోగి తన సాలరీ అకౌంట్ ను పరిశీలించుకోవాలి ప్రతి ఉద్యోగి తన ఎస్‌బీఐ ఖాతా సాలరీ అకౌంట్ గా కొనసాగుతోందో లేదో తప్పని సరిగా పరిశీలించుకోవాలని అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ సూచించారు. శాలరీ అకౌంట్ ద్వారా లభించే అన్ని ప్రయోజనాలను ఉద్యోగులు పూర్తిగా తెలుసుకొని సద్వినియోగం చేసుకోవాలని, ఖాతా విషయంలో ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత బ్యాంకు మేనేజర్లను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని తెలిపారు.అందరు ఉద్యోగులకు సాలరీ అకౌంట్ ప్రయోజనాలపై అవగాహన కల్పించాలి అని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు. ప్రతి ఉద్యోగి తన శాలరీ అకౌంట్ ద్వారా పొందుతున్న ప్రయోజనాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సాలరీ అకౌంట్ ప్రయోజనాలపై సందేహాలు ఉన్న ఉద్యోగులు బ్యాంకు మేనేజర్లను సంప్రదించి వివరాలు తెలుసుకోవాలని తెలిపారు. అన్ని కార్యాలయాల్లోని సిబ్బందికి ఈ శాలరీ ప్యాకేజీకి సంబంధించిన సమాచారాన్ని అందించాలని సూచించారు.సాలరీ అకౌంట్ సంబంధిత వివరాలు, సందేహాల నివృత్తి కోసం ఐడీఓసీ ఖమ్మం బ్రాంచ్ మేనేజర్ సునీతను 9573350305 నంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.ఈ సమావేశంలో ఎస్‌బీఐ ఆర్‌బీఓ చీఫ్ మేనేజర్ రామ్ బరణ్, ఎల్డిఎం రవి ప్రసాద్, ఎస్‌బీఐ జెడ్‌పీ బ్రాంచ్ మేనేజర్ ఇబ్రహీం, రోటరీ నగర్ బ్రాంచ్ చీఫ్ మేనేజర్ గౌతమి, ట్రెజరీ బ్రాంచ్ మేనేజర్ సునీత, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలను సత్వరమే పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**- ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు**



**ఖమ్మం, ఆగస్టు 24, నేటి శుభోదయ :** ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ సమర్పించిన అర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.వేంనూరు మండలం లింగపాలెం ఎస్సి కాలనీ వాసులు గ్రామపంచాయతీలో నిబంధనలకు విరుద్ధంగా కొంతమంది కొత్త ఇల్లు నిర్మాణం చేపట్టుట కొరకు గ్రామ పంచాయతీ రోడ్డు ఇరువైపుల డ్రైనేజీ లను పూడ్చివేశారని, డ్రైన్ లో అక్రమంగా బోరు వేసారని, ఈ పరిస్థితులకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం నగరం వైఎస్సార్ నగర్ కాలనీ కు చెందిన కాలనీ వాసులు అంబేద్కర్ విగ్రహం ప్రక్కన ఉన్న ప్రభుత్వ భూమి ఆక్రమించేందుకు ఆగస్టు 23న అర్ధరాత్రి సేవా లాల్ విగ్రహం పెట్టడం జరిగిందని, గొడవలు అయ్యే అవకాశం ఉన్నదని, ఈ సమస్య పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు .వైరా మండలం గన్నవరం గ్రామానికి చెందిన అశోక్ తాను ఆధార్ ఆపరేటర్ సూపర్వైజర్ పరీక్షలో ఉత్తీర్ణుడై ఉన్నానని, తనకు ఆధార్ సేవలు అందించేందుకు వీలుగా అవకాశం కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఈడీఎం కు రాస్తూ పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సీఈవో దీక్షా రైనా, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి స్పెల్లింగ్ బి పోటీల్లో సత్యశోధక్ విద్యార్థుల ప్రతిభ



**నిజామాబాద్ రూరల్ సిరికొండ , ఆగస్టు 24, నేటి శుభోదయ :** జాతీయ స్థాయి స్పెల్లింగ్ పోటీల్లో సత్యశోధక్ పాఠశాల విద్యార్థినులు విశేష ప్రతిభ కనబరిచి ప్రతిష్ఠాత్మక అవార్డులను సొంతం చేసుకున్నారు. పాఠశాలకు చెందిన సి.హెచ్. స్వేచ్ఛ "స్పెల్లింగ్ మాస్ట్రో " అవార్డును, ఎం. మేఘన "సూపర్ స్పెల్లర్ " అవార్డును★ అందుకుని పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు.హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో గల పి.ఎన్.ఎం. ఉన్నత పాఠశాలలో ఆదివారం విశ్వం ఎడ్యుటెక్ స్కూల్ ల్యాబ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి స్పెల్లింగ్ బీ పోటీల్లో సత్యశోధక్ పాఠశాల విద్యార్థినులు సి.హెచ్. స్వేచ్ఛ "స్పెల్లింగ్ మాస్ట్రో " అవార్డును, ఎం. మేఘన "సూపర్ స్పెల్లర్ " అవార్డును నేషనల్ ఇండిపెండెంట్ స్కూల్స్ అలయన్స్ ప్రధాన కార్యదర్శి కె. తులసి ప్రసాద్, ప్రైవేట్ స్కూల్స్ ప్రిన్సిపల్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బి.ఎస్.ఎన్. మూర్తి, విశ్వం ఎడ్యుటెక్ డైరెక్టర్ ప్రసాద్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా వారు గ్రామీణ ప్రాంతం నుండి జాతీయ స్థాయికి ఎంపిక కావడం పట్ల విద్యార్థులను ప్రశంశించారు. ఆంగ్ల భాష ప్రాముఖ్యతను తెలుపుతూ విద్యార్థులకు ఆంగ్ల ప్రావీణ్యాన్ని పెంపొందించుటకు సూచనలు చేశారు.విద్యార్థినుల విశిష్ట ప్రతిభ పట్ల సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య హర్షం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయి పోటీల్లో తమ విద్యార్థినులు ప్రతిభను చాటి ప్రతిష్ఠాత్మక అవార్డులను సాధించడం పాఠశాలకు ఎంతో గర్వకారణమని తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారిని వివిధ జాతీయ స్థాయి పోటీలకు సన్నద్ధం చేయడంలో ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల సహకారం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో విశ్వం ఎడ్యుటెక్ ప్రతినిధులు వినాయక్, కిషోర్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు గంగారెడ్డి, అంకిత్, పూజిత్ తదితరులు పాల్గొన్నారు.

## చిరుత చర్మం, 17 గోళ్ల విక్రయానికి యత్నం.. నలుగురు అరెస్ట్...

### - బూర్గంపహాడ్‌లో పోలీసుల చాకచక్యం.. నిందితుల నుంచి చిరుత చర్మం, గోళ్లు స్వాధీనం...



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ బూర్గంపహాడ్, ఆగస్టు 24, శుభోదయ :** చిరుత చర్మం, గోళ్లను అక్రమంగా విక్రయించేందుకు ప్రయత్నించిన నలుగురిని బూర్గంపహాడ్ పోలీసులు, టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి ఒక చిరుత చర్మం, 17 చిరుత గోళ్లు, వాటిని తరలించేందుకు ఉపయోగించిన బ్యాగును స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు బూర్గంపహాడ్ ఎస్ఐ నాగ బిక్షం, టాస్క్‌ఫోర్స్ సిబ్బందితో కలిసి సోమవారం ఉదయం తాళ్లగొమ్మూరు గ్రామంలో అనిల్ ఇంటి సమీపంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ఉన్న చిన్న బ్యాగును తనిఖీ చేసి విచారించగా చిరుత చర్మం, గోళ్లు ఉన్నట్లు గుర్తించారు.అడవిలో చిరుతను హతమార్చి..పోలీసుల విచారణలో నిందితులు గత వేసవిలో చింతూరు మండలం గమ్మలకోట గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో గుంతలో చిక్కుకున్న చిరుతను హతమార్చినట్లు వెల్లడైంది. గుంత నుంచి బయటకు రాలేని చిరుతపై రాళ్లు, కర్రలతో దాడి చేసి, బాణాలతో కొట్టి చంపినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం చిరుత చర్మాన్ని వలిచి, గోళ్లను తొలగించి భద్రపరిచినట్లు పేర్కొన్నారు.డబ్బు కోసం విక్రయానికి యత్నంచిరుత చర్మం, గోళ్లను విక్రయించి డబ్బు సంపాదించేందుకు నిందితులు పథకం వేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ క్రమంలో సారపాకకు చెందిన చల్లా అనిల్‌కుమార్‌కు, చింతూరు మండలం గమ్మలకోటకు చెందిన కుంజ భద్రయ్యకు పరిచయం ఏర్పడింది. చిరుత చర్మం, గోళ్లకు కొనుగోలుదారులను సంప్రదించి విక్రయానికి సహకరిస్తానని అనిల్‌కుమార్ చెప్పినట్లు పోలీసులు వెల్లడించారు.దీంతో కుంజ భద్రయ్య, కుంజ గంగరాజు, మడవి కన్నయ్యలు చిరుత చర్మం, గోళ్లను బ్యాగులో పెట్టుకుని తాళ్లగొమ్మూరులోని అనిల్‌కుమార్ ఇంటికి తీసుకువచ్చారు. విక్రయానికి ప్రయత్నిస్తున్న సమయంలో పోలీసులు దాడి చేసి నలుగురినీ అరెస్ట్ చేశారు.ఎస్పీ రోహిత్‌రాజు వెల్లడి నిందితుల నుంచి ఒక చిరుత చర్మం, 17 గోళ్లు, ఒక చిన్న బ్యాగును స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు, తెలిపారు.అరెస్టయిన వారిలో చల్లా అనిల్‌కుమార్ (తాళ్లగొమ్మూరు, సారపాక), కుంజ భద్రయ్య, కుంజ గంగరాజు, మడవి కన్నయ్య (గమ్మలకోట, చింతూరు మండలం, పోలవరం జిల్లా) ఉన్నారు.ఈ దాడిలో పాల్వంచ డీఎస్పీ ఆర్. సతీష్‌కుమార్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, పాల్వంచ సీఐ సతీష్, టాస్క్‌ఫోర్స్ సీఐ రమాకాంత్, ఎస్‌ఐలు నాగ బిక్షం, ప్రవీణ్, సుమంత్‌తో పాటు పలువురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజనుల హక్కులతో పాటు అటవీ సంరక్షణకు ప్రాధాన్యం...

### - కూనారం భూ సమస్యకు 15 రోజుల్లో ప్రాథమిక స్పష్టత: ఎన్‌సీఎస్‌టీ సభ్యుడు జాటోత్ హుస్సేన్...



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 24, నేటి శుభోదయ :** లక్ష్మీదేవిపల్లి మండలం అనిశెట్టిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కూనారం గ్రామంలో అటవీ–రెవెన్యూ భూ సమస్యపై జాతీయ షెడ్యూల్డ్ ట్రైబ్స్ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు. అనంతరం గిరిజనులు, గ్రామస్థులు, రెవెన్యూ, అటవీ, సర్వే శాఖల అధికారులతో పబ్లిక్ హియరింగ్ నిర్వహించి సమస్యలను తెలుసుకున్నారు.భూ సమస్యపై పాత, తాజా సర్వేలు, జాయింట్ సర్వే నివేదికలు, రెవెన్యూ–అటవీ రికార్డులను సమగ్రంగా పరిశీలించి వాస్తవ పరిస్థితిని నిర్ధారించాలని సూచించారు. అంబాసత్రం భూమి ఎక్కడ ఉందో గుర్తించి, ఓవర్‌ల్యాప్ ప్రాంతాలను మరోసారి సర్వే చేసి 15 రోజుల్లో ప్రాథమిక స్పష్టతకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.జాయింట్ సర్వే పారదర్శకంగా నిర్వహించి, పిటిషనర్లు, భూ హక్కుదారులు, గ్రామస్థుల సమక్షంలో సంతకాలు, వాంగ్మూలాలు నమోదు చేయాలని తెలిపారు. గిరిజనుల హక్కులను పరిరక్షిస్తూ అటవీ సంరక్షణ చేపట్టాలని, అర్హులైన గిరిజనులకు అటవీ హక్కుల చట్టం ప్రకారం హక్కులు కల్పించాలని సూచించారు.జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ కూనారం భూ సమస్యకు సంబంధించిన పాత సర్వేలు, జాయింట్ సర్వే నివేదికలు, రెవెన్యూ–అటవీ రికార్డులు, మ్యాపులను సమగ్రంగా పరిశీలించి తుది నివేదిక రూపొందిస్తామని తెలిపారు. దమ్మపేట, కరకగూడెం, అశ్వారావుపేట ప్రాంతాల్లోనూ ఇలాంటి సమస్యల పరిష్కారానికి జాయింట్ సర్వేలు కొనసాగుతున్నాయని చెప్పారు.డీఎఫ్ఓ సిద్ధార్థ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ అటవీ సంరక్షణతో పాటు గిరిజనుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఐటీడీఏ పీవో రాహుల్ మాట్లాడుతూ కూనారం భూ సమస్యకు రెవెన్యూ, అటవీ, సర్వే, ఐటీడీఏ శాఖల సమన్వయంతో శాశ్వత పరిష్కారం చూపుతామని చెప్పారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఆర్డీవో మధు, తహసీల్దార్ శిరీష, రెవెన్యూ, అటవీ, సర్వే శాఖల అధికారులు, గ్రామస్థులు, గిరిజనులు పాల్గొన్నారు.

## మాజీ ఉపసర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే దంపతులు



**మంథని, ఆగస్టు -24, నేటి శుభోదయ :** మాజీ ఉపసర్పంచ్ కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే దంపతులు పరామర్శించారు. గత నెల 25న అనారోగ్యంతో మృతి చెందిన మా అమ్మ ఇనుముల గౌరమ్మ గారి నెల మాసికం సోమవారం జరిగిన సందర్భంగా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ , మంథని మున్సిపల్ మాజీ చైర్మన్ పుట్ట శైలజ మా కుటుంబాన్ని పరామర్శించి, మృతికి గల కారణాలు తెలుసుకొని,మా అమ్మ గారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే , మాజీ చైర్మన్ తో పాటు మంథని బి. ఆర్. ఎస్. నాయకులతో పాటు మా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. గత నెల 24 న సికింద్రాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మా అమ్మ దగ్గరకు రాగా...సరిగ్గా నెల తర్వాత తల్లిని కోల్పోయి దుఃఖ సాగరంలో ఉన్న నన్ను దాదాపు 26 ఏండ్ల తర్వాత మా ఇంటికి వచ్చి నన్ను , మా కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే దంపతులకు మా కుటుంబ సభ్యుల తరపున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపిన ఇనుముల సత్యనారాయణ, హైకోర్టు న్యాయవాది.

## నిత్య కృత్యంగా మారిన శునకాల సంహరణ

**ఖమ్మం, ఆగస్టు 24, నేటి శుభోదయ :** ఖమ్మం నగరంలో వీధి శునకాల సంహరణ నిత్యకృత్యంగా మారింది. గత నెలలో 16 న వీధి శునకాలను సామూహిక హతమార్చిన ఘటన మరువకముందే తాజాగా నగరంలోని గట్టయ్య సెంటర్ ప్రాంతంలో ఓ నాలుగు నెలల వయస్సు ఉన్న వీధి శునకాన్ని స్థానిక జవాను పారతో తల మీద మోది హతమార్చినట్లు తెలుస్తుంది. ఆరోగ్యంగా ఉన్న శునకాన్ని అదే ప్రాంతంలో నివసిస్తున్న నగరపాలక సంస్థలోని రెవెన్యూ సెక్షన్లో పనిచేసే అధికారిని ఆదేశాలతో జవాన్ హతమార్చినట్లు ప్రాథమిక సమాచారం. నగరంలో ఇటీవల చోటు చేసుకుంటున్న వరుస సంఘటనల పట్ల జంతు ప్రేమికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా ఒక్క ఖమ్మం నగరంలోని వీధి శునకాల పట్ల మున్సిపల్ సిబ్బంది, మాజీ కార్పొరేటర్లు అమానవీయంగా ప్రవర్తిస్తున్నారని స్థానిక మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. పదేపదే ఇటువంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయని దీనిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు. జంతు నియంత్రణ కేంద్రంలో వీధి శునకాల శస్త్ర చికిత్స, వ్యాక్సినేషన్ కు సంబంధించిన కొన్ని లోపాలను జంతు ప్రేమికులు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. కొంతమంది మాజీ కార్పొరేటర్లు, మునిసిపల్ సిబ్బంది నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. జంతువుల పట్ల నిర్దయగా ప్రవర్తిస్తూ జంతు సంరక్షణ చట్టానికి తూట్లు పొడుస్తూ మూగజీవులను హతమారుస్తున్నారని దీనిపై రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించనున్నట్లు తెలిపారు. జంతు ప్రేమికులు విక్రమ్ శ్రీనివాస్ నజీర్ లక్ష్మణ్ శర్మ వెంకన్న తదితరులు కమిషనర్ కలిసి వినతి పత్రం అందించారు.

## ఎన్‌సీఎస్‌టీ సభ్యుడు జాతోత్ హుస్సేన్‌కు ఘన స్వాగతం...



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 24, నేటి శుభోదయ :** జిల్లా పర్యటనకు విచ్చేసిన నేషనల్ కమిషన్ ఫర్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ (ఎన్‌సఁీసటీ) సభ్యుడు జాతోత్ హుస్సేన్‌కు జిల్లా కలెక్టర్ అంకిత్ ఘన స్వాగతం పలికారు. సింగరేణి గెస్ట్‌హౌస్‌లో కలెక్టర్ అంకిత్ పూల మొక్కను అందజేసి ఆయనను సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా జిల్లాలో గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి, వారికి అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులతో చర్చించారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలు, మెరుగైన మౌలిక వసతుల కల్పనతో పాటు విద్య, వైద్య రంగాల్లో అందిస్తున్న సేవలను అధికారులు ఎన్‌సీఎస్‌టీ సభ్యుడికి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఐటీడీఏ పీఓ రాహుల్, జిల్లా అటవీ శాఖ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ ట్రైనింగ్ అండ్ ప్రొడక్షన్ సెంటర్ ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం

### : జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముజాహిద్

- **మైనారిటీ మహిళలకు శిక్షణ, ఉపాధి కల్పనకు సెంటర్ ఏర్పాటుకు అర్హులైన మైనారిటీస్, ముస్లిం ఎన్జీవోలు, బైతుల్‌మాల్ సంస్థలు దరఖాస్తులను ఆగస్టు 31లోగా సమర్పించాలి**

**ఖమ్మం, ఆగస్టు 24, నేటి శుభోదయ :** తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్, హైదరాబాద్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో మైనారిటీ మహిళలకు శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కమ్యూనిటీ ట్రైనింగ్ అండ్ ప్రొడక్షన్ సెంటర్ ఏర్పాటు కొరకు ఖమ్మం జిల్లాకు చెందిన అర్హులైన మైనారిటీస్/ముస్లిం ఎన్జీవోలు/బైతుల్‌మాల్ సంస్థల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముజాహిద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకునే సంస్థలు మైనారిటీలు అధికంగా ఉన్న ప్రాంతంలో 240 చదరపు గజాల భూమిని కలిగి ఉండాలని, పూర్తి ప్రాజెక్టు రిపోర్టుతో పాటు గత మూడు సంవత్సరాల వార్షిక నివేదికలు, ప్రోగ్రెస్ రిపోర్టు, వర్క్ ఆర్డర్ల విలువ, ప్రొడక్షన్ వివరాలను సమర్పించాలని తెలిపారు. అలాగే ప్రొవిజినల్ బ్యాలెన్స్ షీట్‌తో పాటు గత 3 సంవత్సరాల ప్రాఫిట్ అండ్ లాస్ అకౌంట్లు, ఆడిట్ నివేదికలు, బ్యాంక్ స్టేట్‌మెంట్లు సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.ట్రైనింగ్ సెంటర్ నిర్వహణ కోసం ప్రత్యేక బ్యాంక్ ఖాతా, కమిటీ ఏర్పాటు చేయడంతో పాటు ట్రస్ట్ డీడ్ కాపీ, ట్రస్టీల వివరాలు, ప్రతిపాదిత ప్రదేశం, అక్కడ ఉన్న ప్రాథమిక సౌకర్యాల ఫొటో కాపీలను దరఖాస్తుతో పాటు సమర్పించాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి తెలిపారు.అర్హతలు కలిగిన ముస్లిం మైనారిటీలు తమ దరఖాస్తులను ఆగస్టు 31వ తేదీలోపు కలెక్టరేట్ లో ఉన్న జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కార్యాలయం, రెండవ అంతస్థు, రూమ్ నెం. ఎస్ –29లో సమర్పించాలని ఆయన సూచించారు. ఇతర వివరాలకు 9704003002 నంబర్ లో సంప్రదించాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముజాహిద్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## తెలుగు భాషకు సేవ చేయాలి : యలమద్ది



**ఖమ్మం, ఆగష్టు 24, నేటి శుభోదయ :**
ఖమ్మం నగరంలోని మోమినాన్ హైస్కూల్లో తెలుగు కవుల ముఖచిత్ర ప్రదర్శన ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమాన్ని సందర్శించిన పి ఆర్ టి యు ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు, హెల్పింగ్ హాండ్స్ కోఆర్డినేటర్ యలమద్ది వెంకటేశ్వర్లు (వై. వి) మాట్లాడుతూ విద్యార్థుల్లో విలువలు పెరగాలి అంటే తెలుగు పాఠ్య పుస్తకంలోని అంశాలు అవగాహన చేసుకోవాలి అదేవిధంగా తెలుగు కవులను గుర్తించటం వారి గొప్పతనాన్ని తెలుసుకోవటం అనేది చాలా ముఖ్యం. తెలుగు భాషకు ఎంతో సేవ చేసిన ఆ మహనీయుల చిత్రాలు చూడటం అదృష్టం అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన తెలుగు ఉపాధ్యాయులు, బాలసాహితీవేత్త సయ్యద్ షఫీ ని శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాత రాఘవయ్య, పిల్లలమర్రి కొండలరావు, ముళ్ళపూడి జార్జ్, కన్నెగంటి వెంకటయ్య, రమణ, రాయల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి నియంత్రణ కు యాక్షన్ ప్లాన్

- ఇతర రాష్ట్రాల మద్యం సరఫరా ఎట్టి పరిస్థితిలో క్షమించం
- ఎమ్మార్పీ కి మించి మద్యం విక్రయిస్తే కేసులు నమోదు చేస్తాం
- ఎక్సైజ్ అసిస్టెంట్ కమీషనర్ ఆర్.కిషన్



**ఖమ్మం, ఆగష్టు 24, నేటి శుభోదయ :** గంజాయి నియంత్రణ కోసం ప్రత్యేక యాక్షన్ ప్లాన్ ను ఏర్పాటు . చేసినట్లు ఎక్సైజ్ అసిస్టెంట్ కమీషనర్ ఆర్.కిషన్ పేర్కొన్నారు. స్థానిక ఎక్సైజ్ సర్కిల్ స్టేషన్ ను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోకి గంజాయి రాకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. భద్రాచలం లో ప్రత్యేకంగా ఎన్ఫోర్స్మెంట్ టీమ్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిరంతరం ప్రత్యేక నిఘా ద్వారా గంజాయి ని కట్టడి చేస్తున్నట్లు తెలిపారు. 'ఉమ్మడి జిల్లా ను సారా రహిత డివిజన్ గా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి మద్యం సరఫరా చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. అంతర్ రాష్ట్ర చెకోపోస్టుల ద్వారా ఎన్డీపీ మద్యం ను అరికడుతున్నట్లు తెలిపారు. ఇతర రాష్ట్రాల మద్యం ను ఎట్టి పరిస్థితులలో క్షమించేది లేదన్నారు. అక్రమ వ్యాపారం పై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. మద్యం దుకాణాలలో ఎమ్మార్పీ కి మించి విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మద్యం వ్యాపారులు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. లేని పక్షంలో చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. బెల్టాపు లు నిర్వహణ పై కేసులు నమోదు చేస్తామన్నారు. నేలకొండపల్లి ఎక్సైజ్ స్టేషన్ భవనం పనుల కోసం మంత్రి శ్రీనివాసరెడ్డి రూ. 10 లక్షలు మంజూరు ప్రతిపాధనలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి స్టేషన్ ఇంచార్జ్ సీఐ టి.లత ఉన్నారు.

## పేదల ఇళ్ల స్థలాలను వెంటనే మంజూరు చేయాలి : బీజేపీ

- తలకొండపల్లి తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు



**తలకొండపల్లి, ఆగస్టు 24, నేటి శుభోదయ :**
రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 6, 7 లో గతంలో కేటాయించిన ప్లాటను వెంటనే పేద ప్రజలకు మంజూరు చేయాలని తలకొండపల్లి మండల బీజేపీ పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం మండల అధ్యక్షులు తిరుమణి రవి గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ (MRO)కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా కార్యదర్శి శాణమోని పాండు మాట్లాడుతూ..దాదాపు 30 సంవత్సరాల క్రితమే ఎస్సీ, బీసీ వర్గాలకు చెందిన పేద ప్రజలకు ఈ సర్వే నెంబర్లలో ఇళ్ల స్థలాల పట్టాలు ఇచ్చారని గుర్తుచేశారు.అయితే ఇంతవరకు ఆ స్థలాలు లబ్దిదారులకు దక్కకపోవడం దారుణమన్నారు. ఏళ్లు గడుస్తున్నా, ప్రభుత్వాలు మరియు నాయకులు మారుతున్నా పేదల ప్లాట్ల సమస్యను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. గతంలో బీజేపీ ఆధ్వర్యంలో చేసిన ఉద్యమాలకు స్పందించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన నాయకులు, మాట తప్పి ప్రజలను మళ్లీ మోసం చేశారని ధ్వజమెత్తారు.ప్రభుత్వం స్పందించి గతంలో ఇచ్చిన పట్టాల ప్రకారం పేదలకు వెంటనే భూమిని అప్పగించాలని,లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా, మండల నాయకులు హరికాంత్, సూర్య నాయక్,పోతుగంటి మహేష్, ఆర్య నాయక్,శేఖర్ గౌడ్, గణేష్, కిరణ్, తుమ్మ శీను, సురేష్, నూక మహేష్, చందు, రాకేష్, శివ, సోమ్లా, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం వైద్యరంగంలో నవశకం

- 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ ప్రారంభానికి సిద్ధం
- మంత్రి తుమ్మల చేతుల మీదుగా ప్రారంభోత్సవం
- రూ.23.75 కోట్లతో అత్యాధునిక భవనాలు, సదుపాయాల కల్పన
- కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ వైద్యం
- తీవ్ర అనారోగ్యంతో బాధపడే వారికి అత్యాధునిక క్రిటికల్ కేర్ సేవలు
- హైదరాబాద్‌కు తరలింపు అవసరం తగ్గే అవకాశం
- మంత్రి తుమ్మల ప్రత్యేక చొరవతో సాకారమైన కీలక ప్రాజెక్టు





**ఖమ్మం, ఆగష్టు 24, నేటి శుభోదయ :**
ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజారోగ్య చరిత్రలో మరో కీలక అధ్యాయానికి నాంది పలికేందుకు ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సిద్ధమైంది. ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రి గడప తొక్కే రోగులకు కార్పొరేట్ స్థాయి వైద్యం ప్రభుత్వ ఆసుపత్రిలోనే అందుబాటులోకి వచ్చింది. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మించిన అత్యాధునిక 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్‌ను రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అంగరంగ వైభవంగా ప్రారంభించనున్నారు. తీవ్రమైన అనారోగ్యంతో, ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రికి చేరుకునే రోగులకు సత్వరమే అత్యుత్తమ వైద్య సేవలు అందించేందుకు ఈ సదుపాయం ఎంతో దోహదపడునుంది. ఇది కేవలం ఒక భవన ప్రారంభోత్సవం కాదు. ఖమ్మం జిల్లా ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం వేసిన మరో దృఢమైన అడుగుగా వైద్య వర్గాలు అభివర్ణిస్తున్నాయి. సామాన్యులకు సైతం కార్పొరేట్ వైద్యం అందించడమే లక్ష్యంగా మంత్రి తుమ్మల వేసిన అడుగులు కృషి నేడు ఫలించింది.--- రూ.23.75 కోట్లతో రూపుదిద్దుకున్న అధునాతన నిర్మాణం ఈ క్రిటికల్ కేర్ బ్లాక్ ఏర్పాటుకు ప్రభుత్వం రూ.23.75 కోట్ల భారీ పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. 2023 జూన్ 7న జారీ అయిన జీవో ఆర్‌టీ నంబర్ 311 ద్వారా ఈ అనుమతులు లభించడంతో నిర్మాణ పనులకు వేగం పెరిగింది. రూ.12.66 కోట్ల అంచనా వ్యయంతో టెండర్ ప్రక్రియ చేపట్టగా, 2.79 శాతం తక్కువ ధరకే కాంట్రాక్టు ఖరారు కావడం విశేషం. ఇప్పటివరకు నిర్మాణానికి సుమారు రూ.15.27 కోట్లు వెచ్చించినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి.--- వైద్య పరికరాలకు రూ.8.48 కోట్లు కేటాయింపు మంజూరైన మొత్తం నిధుల్లో నిర్మాణ వ్యయం పోను మిగిలిన రూ.8.48 కోట్లను అత్యాధునిక వైద్య పరికరాల సమకూర్పుకు వినియోగించనున్నారు. దీనితో కేవలం భవనం మాత్రమే కాకుండా, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన సాంకేతిక సదుపాయాలు కూడా అందుబాటులోకి రానున్నాయి. ఫలితంగా క్రిటికల్ కేర్ చికిత్సలో నాణ్యత మరింత మెరుగుపడనుంది.--- నాలుగంతస్తుల్లో సమగ్ర వైద్య సదుపాయాలు నాలుగు అంతస్తుల్లో విశాలంగా నిర్మించిన ఈ క్రిటికల్ కేర్ బ్లాక్‌లో రోగుల అవసరాలకు అనుగుణంగా వివిధ విభాగాలను ఏర్పాటు చేశారు.రెండు ఐసీయూ విభాగాల్లో 20 పడకల చొప్పున 40 పడకలు.20 పడకల జనరల్ వార్డు,5 పడకల డయాలసిస్ వార్డు.గుండెపోటు, రోడ్డు ప్రమాదాలు, తీవ్ర శ్వాసకోశ సమస్యలు, మూత్రపిండాల వైఫల్యం తదితర అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగులకు అవసరమైన క్రిటికల్ కేర్ సేవలను ఒకే చోట అందించే అవకాశం ఏర్పడనుంది.--- హైదరాబాద్‌కు తరలింపు అవసరం తగ్గే అవకాశం ఇప్పటివరకు తీవ్ర అనారోగ్య పరిస్థితుల్లో ఉన్న రోగులను మెరుగైన క్రిటికల్ కేర్ కోసం హైదరాబాద్ వంటి నగరాలకు తరలించాల్సిన పరిస్థితి ఉండేది. ఈ క్రమంలో ప్రయాణ సమయం కీలకంగా మారేది. తాజాగా ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోనే అత్యాధునిక క్రిటికల్ కేర్ సేవలు అందుబాటులోకి రానుండటంతో అత్యవసర సమయంలో విలువైన సమయం ఆదా కావడంతో పాటు రోగుల ప్రాణాలను కాపాడే అవకాశాలు మెరుగుపడనున్నాయి. ఖమ్మం జిల్లావాసులతో పాటు చుట్టుపక్కల మండలాలు, పొరుగు జిల్లాల ప్రజలు కూడా ఈ సదుపాయం ద్వారా ప్రయోజనం పొందనున్నారు.--- ప్రభుత్వ వైద్యానికి మరింత బలం ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆధునిక వైద్య సదుపాయాలను బలోపేతం చేయడం ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. అందులో భాగంగా ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ అందుబాటులోకి రానుండటం జిల్లా వైద్య రంగానికి ఒక కీలక ముందడుగుగా నిలవనుంది.--- నేడు మంత్రి తుమ్మల చేతుల మీదుగా ప్రారంభం సుదీర్ఘ నిర్మాణ ప్రక్రియను పూర్తి చేసుకున్న 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా నేడు లాంఛనంగా ప్రారంభం కానున్న ఈ అత్యాధునిక వైద్య సదుపాయం ఖమ్మం ప్రభుత్వ వైద్య సేవల చరిత్రలో కొత్త అధ్యాయానికి నాంది పలకనుంది. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు, ప్రభుత్వ వైద్యంపై ప్రజల్లో మరింత విశ్వాసాన్ని పెంపొందించనుంది.

## ప్రజావాణిలో ప్రజల సమస్యల స్వీకరణ, పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు



**ఖమ్మం, ఆగష్టు 24, నేటి శుభోదయ :**
ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించిన మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య. ప్రజలకు సులభంగా సేవలు అందేలా నగరంలోని వివిధ జోనల్ కార్యాలయాలు, కార్యాలయ కేంద్రాల్లో ప్రజావాణి నిర్వహించారు.ప్రజావాణి నిర్వహించిన కేంద్రాలు. న్యూ మున్సిపల్ కార్యాలయం, ప్రధాన కార్యాలయం,బల్లేపల్లి నార్త్ జోనల్ కార్యాలయం, నార్త్ జోన్, బల్లేపల్లి. ఓల్డ్ మున్సిపల్ కార్యాలయం, సౌత్ జోన్.జమలాపురం కేశవరావు పార్క్ – వెస్ట్ జోన్, మమత రోడ్ – ఈస్ట్ జోన్. ఈ సందర్భంగా ప్రజల నుంచి డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్యం, ఆస్తి అసెస్‌మెంట్, టౌన్ ప్లానింగ్ తదితర సమస్యలపై అర్జీలు వచ్చాయి. --- అర్జీలు, మరియు ఫిర్యాదుదారులుఆర్. శంకర్ – 15వ డివిజన్, కవిరాజ్‌నగర్: కొత్త డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని కోరుతూ, ఆర్. శంకర్ – 15వ డివిజన్, కవిరాజ్‌నగర్: పాత ఆర్‌అండ్‌బీ కార్యాలయం వెనుక పారిశుధ్య సమస్యను పరిష్కరించాలని కోరారు.షేక్ జాఫర్ హుస్సేన్ – రాపర్తినగర్: టౌన్ ప్లానింగ్‌కు సంబంధించిన సమస్యను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.షేక్ హమీద్ – చెరువుబజార్: కొత్త డ్రైనేజీ నిర్మాణం చేయాలని కోరారు. కె. తిరుమలరావు – 19వ డివిజన్, కొత్తగూడెం: ఆస్తి అసెస్‌మెంట్‌కు సంబంధించిన సమస్యను పరిష్కరించాలని .టి. నవీన్ కుమార్ – 19వ డివిజన్, కొత్తగూడెం: అసెస్‌మెంట్‌కు సంబంధించిన సమస్యపై అర్జీని ఇచ్చారు ఎ. సునీతాబాయి – 11వ డివిజన్, లెనిన్‌నగర్: కుక్కల సమస్యను పరిష్కరించాలని కోరారు. ప్రజావాణిలో అందిన అర్జీలు మరియు ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులకు పంపించి, సమస్యలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల సమస్యలకు త్వరగా పరిష్కారం అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని మున్సిపల్ కమిషనర్ అధికారులకు సూచించారు.ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చే అవకాశం కల్పిస్తూ, వాటి పరిష్కారానికి ఖమ్మం నగరపాలక సంస్థ చర్యలు కొనసాగిస్తోంది.

## గౌడల స్మశానవాటిక అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి.. గౌడ సంఘం సభ్యుల వినతి

**మల్కాజిగిరి, ఆగస్టు 24, నేటి శుభోదయ :**
ఓల్డ్ నేరేడ్‌మెట్‌లోని గౌడ సంఘం స్మశాన వాటికలో మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరయ్యాయి. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు స్మశానవాటిక అభివృద్ధికి అవసరమైన నిధులను మంజూరు చేసినట్లు గౌడ సంఘం ప్రతినిధులు తెలిపారు.ఈ మేరకు ఓల్డ్ నేరేడ్‌మెట్ గౌడ సంఘం సభ్యులు మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగదీష్‌గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం మల్కాజిగిరి మున్సిపల్ జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్‌ను కలిసి స్మశానవాటికలో నెలకొన్న సమస్యలను వివరించారు. గౌడ కులస్తులకు చెందిన స్మశానవాటికలో మౌలిక వసతుల కొరతను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు. స్పందించిన జోనల్ కమిషనర్.. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అవసరమైన నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు.సమస్యల పరిష్కారానికి కృషిఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగదీష్‌గౌడ్ మాట్లాడుతూ.. ఓల్డ్ నేరేడ్‌మెట్ గౌడ కులస్తులకు స్మశానవాటికలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి దృష్టికి సమస్యను తీసుకెళ్లినట్లు తెలిపారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి అధికారులతో మాట్లాడి నిధులు మంజూరు చేయించారని పేర్కొన్నారు. స్మశానవాటికలో అవసరమైన అభివృద్ధి పనులు త్వరగా పూర్తయ్యేలా అధికారులతో సమన్వయం చేసుకుంటామని



తెలిపారు.గౌడ సంఘం సమస్యల పరిష్కారానికి చొరవ చూపిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి, నిధుల మంజూరుకు సహకరించిన జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్‌కు, సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగదీష్‌గౌడ్‌కు గౌడ సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజా ఫిర్యాదులపై సత్వర చర్యలు



**మల్కాజిగిరి, ఆగస్టు 24, నేటి శుభోదయ :** ప్రజల నుంచి అందే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించి, బాధితులకు త్వరితగతిన ఉపశమనం కల్పించాలని మల్కాజిగిరి జోనల్ కమిషనర్ అధికారులను ఆదేశించారు. మల్కాజిగిరి జోనల్ కార్యాలయంలో సోమవారం జోనల్ కమిషనర్ అధ్యక్షతన ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా జోన్ పరిధిలోని వివిధ సర్కిళ్ల నుంచి ప్రజలు తమ సమస్యలపై ఫిర్యాదులు సమర్పించారు.ప్రజావాణిలో మొత్తం 16 ఫిర్యాదులు అందాయి. కీసర సర్కిల్ నుంచి అత్యధికంగా 7 ఫిర్యాదులు రాగా, మల్కాజిగిరి, మౌలాలి సర్కిళ్ల నుంచి నాలుగేసి, బోయిన్‌పల్లి నుంచి ఒక ఫిర్యాదు వచ్చింది. అల్వాల్ సర్కిల్ నుంచి ఒక్క ఫిర్యాదు కూడా రాలేదు.ఫిర్యాదుల వివరాలు: మల్కాజిగిరి–4, మౌలాలి–4, బోయిన్‌పల్లి–1, అల్వాల్–0, కీసర–7.పరిష్కారంపై పర్యవేక్షణప్రజావాణిలో స్వీకరించిన అన్ని ఫిర్యాదులను జోనల్ కమిషనర్ పరిశీలించారు. సమస్యల స్వభావాన్ని బట్టి సంబంధిత అధికారులకు అప్పగించి, నిబంధ నల మేరకు పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయకుండా, తీసుకున్న చర్యలను ఎప్పటికప్పుడు సమీక్షించాలని స్పష్టం చేశారు.కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా, సూపరింటెండింగ్ ఇంజినీర్ లక్ష్మణ్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ వి.బి. శ్రీనివాస్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు ఈ. లోక్య, జి. కవిత, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ అజయ్, డీడీ (యూబీడీ) బి. శ్రీధర్‌రావు, డీఈఈ (ఎస్‌డబ్ల్యూఎం) ప్రశాంతి, వెటర్నరీ అధికారి డా. టి. సంజయ్, ఏఎంఓహెచ్ డా. కె. మంజుల తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఓటు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి : కాంగ్రెస్ నేత నూతి



**ఖమ్మం, ఆగష్టు 24, నేటి శుభోదయ :** సర్ ఫేజ్ 2 పై బూత్ లెవెల్ సూపర్ వైజర్ లు, బూత్ లెవెల్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలిజిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ జాబితా సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా అనామలీస్ మరియు నోమ్యాపింగ్ గా నమోదు కాబడిన ఓటర్లకు నోటీసులు ఇవ్వనున్నారని, ఖమ్మం నియోజకవర్గ పరిధిలో 65,276, పాలేరు నియోజకవర్గ పరిధిలో 40698, మధిర నియోజకవర్గ పరిధిలో 27834, వైరా నియోజకవర్గ పరిధిలో 22,101,సత్తుపల్లి నియోజక వర్గ పరిధిలో 20226 జిల్లా మొత్తంలో 1,76,135 మంది ఓటర్లకు నోటీసులు ఇవ్వనున్నారని.అర్హత గల ప్రతి పౌరునికి వోటు హక్కు కల్పించాలని కావున ఈ తరుణంలో బూత్ లెవెల్ ఏజెంట్లు బూత్ లెవెల్ ఆఫీసర్ తో కలిసి ప్రతి ఇంటికి వెళ్ళి నోటీస్ పై వోటర్లకు అహగాహన కల్పించాలని కోరారు. అదే విధంగా ఇటీవల టి పి సి సి అద్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం మండల , పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్య క్షులను బూత్ లెవెల్ సూపర్ వైజర్ గా నియమించటం జరిగిందని, బూత్ లెవెల్ సూపర్ వైజర్ లు మండలంలోని అన్ని బూత్ లను పరిశీలించాలని, బూత్ లెవెల్ ఏజెంట్లకు తగు సలహా సూచనలు చేయాలని మండల, పట్టణ అధ్యక్షులను పత్రికాముఖంగా కోరిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్. అదే విధంగా ది 27-08-2026 న జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక ఓటర్ జాబితా సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్ -2026) ప్రక్రియలో భాగంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో గ్రామ, వార్డు సభలు నిర్వహిం చనున్నారని కావున టి పి సి సి అద్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ల ఆదేశానుసారం బూత్ లెవెల్ సూపర్ వైజర్ లు,బూత్ లెవెల్ ఏజెంట్లు, ముఖ్య నాయకులు ఈ కార్యక్రమం అత్యంత ప్రాధాన్యతగా తీసుకొని అందరు పాల్గొని అర్హత గల ప్రతి పౌరుని ఓటు జాబితాలో చేర్చేందుకు కృషి చేయాలని కోరారు.

# బాసరలో ఘనంగా సరస్వతీ రుద్రహోమం





**నేరెడ్ మెట్ , ఆగస్టు 24, నేటి శుభోదయ :** బాసర జ్ఞాన సరస్వతీ దేవి సన్నిధిలో సరస్వతీ రుద్రహోమాలు, మహా అన్నదాన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి ఆధ్వర్యంలో బాసర క్షేత్రంలోని జ్ఞాన సరస్వతీ దేవాలయం సమీపంలోని శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమంలో కోటి పార్థివ శివలింగ, శ్రీ మేధా దక్షిణామూర్తి సహిత ద్వాదశ జ్యోతిర్లింగ మందిర మాసోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందుగా దీపారాధన, కలశస్థాపన, విఘ్నేశ్వర పూజ నిర్వహించారు. అనంతరం కోటి పార్థివ లింగాలకు, శ్రీ మేధా దక్షిణామూర్తి సహిత ద్వాదశ జ్యోతిర్లిం గాలకు మహా రుద్రాభిషేకం, పుష్పార్చన, బిల్వార్చన చేపట్టారు. గోపూజతో పాటు గణపతి, నవగ్రహ, రుద్రహోమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు మహా అన్నదానం చేశారు.దేవాలయ అభివృద్ధికి సహకారంసికింద్రా బాద్–అల్వాల్ పట్టణ ఆర్యవైశ్య సంఘం సభ్యులు కార్యక్ర మంలో పాలొని భూదాన సంకల్ప పూజ నిర్వహించారు. దేవాలయ అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అంది స్తామని వారు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. ప్రతి నెల మూడో ఆదివారం ఉచితంగా ఆధ్యాత్మిక, ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించను న్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా భరతనాట్యం, కూచిపూడి నృత్య ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.నాట్య ప్రద ర్శనల్లో పాల్గొనడానికి ఆసక్తి ఉన్న నాట్య గురువులు 99483 32032 నంబర్‌లో సంప్రదించాలని నిర్వాహకులు, వ్యవస్థాపక అధ్యక్షులు శివశ్రీ నిర్మల అంబికానాథశర్మ–సంధ్య దంపతులు కోరారు. కార్యక్రమంలో భక్తులు, ఆధ్యాత్మికవేత్తలు, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం



**మేడ్చల్ మల్కాజిగిరి, ఆగస్టు 24, నేటి శుభోదయ :** ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించడమే జిల్లా యంత్రాంగం ప్రధాన లక్ష్యమని మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేం దర్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ సముదాయం (ఐడీఓసీ) సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజా వాణికి వచ్చే ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులకు పంపి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. అందిన దరఖాస్తులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, పరిష్కారంలో ఎలాంటి జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలకు సంబంధించి ప్రజల నుంచి మొత్తం 75 దరఖాస్తులు అందినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఆయా సమస్యలను సంబంధిత శాఖల అధికారులకు పంపించి, నిబం ధనల మేరకు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.కార్యక్ర మంలో జిల్లా రెవెన్యూ అధికారి మాలతి, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## బోయిన్‌పేట యువకుల సాహసం స్ఫూర్తిదాయకం...

- నేటి యువతకు అరవింద్...రాజశేఖర్‌లు ఆదర్శం
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని, ఆగష్టు-24, నేటి శుభోదయ :** పదకొండు రోజుల క్రితం మంథని పట్టణంలోని బొక్కల వాగులో మునిగిపోయిన బాలికను రక్షించిన యువకుల సాహసం స్ఫూర్తిదాయకమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. సోమవారం మంథని పట్టణంలోని రాజగృహాలో బోయిన్‌పేటకు చెందిన అంకం రాజశేఖర్, ఆకుల అరవింద్ అనే ఇద్దరు యువకులను శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోయిన్‌పేటకు చెందిన పర్శవేన రాజు యాదవ్ అలియస్ ఆర్‌కే యాదవ్ గొర్లను మేపుకుంటూ బొక్కలవాగు దాటే క్రమంలో వాగులో మునిగిపోయాడని, నీటిలో మునిగిపోతున్న తండ్రిని కాపాడేందుకు ప్రయత్నం చేసిన ఆయన కూతురు సైతం నీటిలో మునిగిపోయిందని తెలిపారు. నీటిలో మునిగిపోతూ కేకలు వేయడంతో సమీపంలోని గోదాంలో పనికి వెళ్తున్న అంకం రాజశేఖర్, ఆకుల అరవింద్‌లు బాలిక కేకలు విని ఆలస్యం చేయకుండా వాగులోకి దూకి తమ ప్రాణాలు లెక్కచేయకుండా బాలిక ప్రాణాలు కాపాడారని తెలిపారు. బాలికను రక్షించేందుకు ఇద్దరు యువకులు అత్యంత సాహసం చేశారని ఆయన కొనియాడారు. ఈనాడు యువత చెడుమార్గాల వైపు పయని స్తుంటే ఇద్దరు యువకులు మాత్రం గొప్ప సాహసం చేసి నేటి యువతరానికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. అలాగే ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరు ఈత నేర్చుకోవాలని, అత్యవసర పరిస్థితుల్లో ఈత ఎంతో మంది ప్రాణాలను కాపాడు తుందని ఆయన తెలిపారు. అనంతరం సాహసం చేసిన యువకులతో కలిసి అల్పాహారం స్వీకరించారు.

## మంథని ప్రజావాణిలో 8 దరఖాస్తులు స్వీకరణ :ఎంపీడీవో కే. శ్రీజ రెడ్డి



**మంథని, ఆగస్టు 24, నేటి శుభోదయ :** మంథని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ప్రజల నుంచి పలు సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు.శాఖల వారీగా ఇందిరమ్మ ఇళ్లకు 3, రెవెన్యూ శాఖకు 3, విద్యుత్ శాఖకు 1, పంచాయతీరాజ్ శాఖకు 1 చొప్పున మొత్తం 8 దరఖాస్తులు స్వీకరించినట్లు ఎంపీడీవో శ్రీజ రెడ్డి మంథని ఎంపీడీవో కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

## సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా ముందుకు సాగుతున్నాం

**- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**



**మంథని, ఆగస్టు 24, నేటి శుభోదయ :** ప్రజా సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావించి ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సంక్షేమంతో పాటు మౌలిక వసతుల అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.సోమవారం మంథని మండలం గంగాపురి వద్ద రూ.2.55 కోట్లతో నిర్మించిన 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ను, కమాన్‌పూర్‌లో రూ.75 లక్షలతో నిర్మించిన నూతన తహసీలార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్, రహదారులు, తాగునీరు, విద్య, వైద్య సదుపాయాలను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.గంగాపురి సబ్‌స్టేషన్‌తో పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడుతుందని, రైతులు, గృహ వినియోగదారులు, వ్యాపారులు, పరిశ్రమలకు నాణ్యమైన విద్యుత్ అందేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు.భూ భారతి ద్వారా భూ సమస్యలకు పరిష్కారంధరణి వల్ల ఏర్పడిన భూ సమస్యలకు పరిష్కారం చూపించేందుకు భూ భారతి ద్వారా చర్యలు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. భూ రికార్డులను ప్రక్షాళన చేసి పారదర్శకంగా సేవలు అందిస్తున్నామన్నారు. మొదటి దశలో ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో భూ రీ-సర్వే చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.రైతులు, భూ యజమానులు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా అధికారులు పనిచేయాలని ఆదేశించారు.కమాన్‌పూర్‌లో నిర్మించిన నూతన తహసీల్దార్ కార్యాలయం ప్రజలకు సేవా కేంద్రంగా పనిచేయాలని, దరఖాస్తులు, ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా నిర్ణీత గడువులో పరిష్కరించాలని మంత్రి సూచించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమన్వయంతో అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రజల ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, ఆర్డీఓ సురేష్, తహసీల్దార్ వాసంతి, ప్రజా ప్రతినిధులు, విద్యుత్, రెవెన్యూ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసు ప్రజావాణి కార్యక్రమంలో 32 ఫిర్యాదులను స్వీకరించిన పోలీస్ కమిషనర్




**నిజామాబాద్, ఆగస్ట్ 24, నేటి శుభోదయ**

నిజామాబాదు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఫిర్యాదు దారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది.సోమవారంప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల యొక్క ఎస్.ఐ,సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని,పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా,మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ,వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా,పోలీసులు ప్రజలకు మరింత దగరయ్యేలా,శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య తెలియజేశారు.ప్రజా సమస్యల పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.

## తెలంగాణ ప్రభుత్వం ఆటో మోటార్ రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించినందుకు కృతజ్ఞత తెలియజేసిన జె ఏ సి నాయకులు



**ఖమ్మం, ఆగష్టు 24, నేటి శుభోదయ :** స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నందు ఆటో మోటార్ వర్కర్స్ జె ఏ సి ఆధ్వర్యంలో ఐ యన్ టి యు సి మోటారు రంగం జిల్లా అధ్యక్షులు పాల్వంచ కృష్ణ అధ్యక్షతన జరిగిన కృతజ్ఞత సభలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ , అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగళ్ల దీపక్ చౌదరి , పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఐ యన్ టి యు సి ఆటో వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు కమర్తపు మురళి, ఐ యన్ టి యు సి నగర అధ్యక్షుడు నరాల నరేష్ మోహన్ నాయుడు మాట్లాడుతూ నిన్న జె ఏ సి నాయకుల తో జరిగిన చర్చలలో ఆటో మోటార్ కార్మికుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పరిష్కారం దిశగా నిర్ణయాలు తీసుకున్నారని కాంగ్రెస్ పార్టీ కార్మికుల పక్షాన ఉంటుందని పేద ప్రజల పార్టీ కాంగ్రెస్ పార్టీ అని వారు తెలియజేశారు. త్వరలోనే మీసమస్యలన్నీ పరిష్కారం అవుతా యని ఖమ్మం జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకుపోయి వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చూస్తామని వారు తెలియజేశారు . నాయకులు మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో జె ఏ సి నాయకులు సి ఐ టి యు జిల్లా ఉపేందర్ బి ఆర్ టి యు నాయకులు షేక్ సత్తార్ మియా టి యు సి ఐ నాయకులు కంకణాల శ్రీనివాస్ టి యన్ టి యు సి నాయకులు గాడు రవీందర్ ఐ ఎఫ్ టి యు నాయకులు శ్రీకాంత్ఏ ఐ టి యు సి నాయకులు రావుల శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ యన్ టి యు సి ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు వీరేందర్ రెడ్డి నగర అధ్యక్షుడు తోట సైదులు పార్లమెంట్ అధ్యక్షుడు కటకూరి ఉమారావు, యూనియన్ నాయకులు మైస ఆంజనేయులు , ఎం డి రఫీ , లక్ష్మీనారాయణ , ఎస్ కే సలీం , ముల్లర్ , నాయుడు , ఎస్ కే జానీ మియా, మేకల వినోద్, పండు , కృష్ణమాచారి , శేఖర్ , వెంకటేశ్వర్లు , శివరాత్రి నాగేశ్వరావు, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

## గాంధీ భవన్‌లో సచిన్ సవంత్‌తో తోపాజి అనంతకిషన్ ముఖాముఖి



**సంగారెడ్డి, ఆగష్టు 24, నేటి శుభోదయ :**

హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సవంత్‌తో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజి అనంతకిషన్ ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు, SIR తదితర అంశాలపై సచిన్ సవంత్ ఆరా తీసినట్లు అనంతకిషన్ తెలిపారు.ప్రధానంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు ఏ మేరకు చేరుతున్నాయి, ప్రజల నుంచి వస్తున్న స్పందన ఎలా ఉంది, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలకు అప్పగించిన కార్యక్రమాలను ఎంతవరకు పూర్తి చేశారు అనే విషయాలను సచిన్ సవంత్ అడిగి తెలుసుకున్నట్లు చెప్పారు.అలాగే కాంగ్రెస్ పార్టీలో తన రాజకీయ ప్రస్థానం, ఇప్పటివరకు పార్టీలో నిర్వహించిన బాధ్యతలు, చేపట్టిన పదవులు, పార్టీ కోసం చేసిన కార్యక్రమాల గురించి కూడా సచిన్ సవంత్ వివరాలు అడిగి తెలుసుకున్నారని అనంతకిషన్ తెలిపారు.సచిన్ సవంత్ అడిగిన అన్ని అంశాలకు తాను స్పష్టంగా సమాధానాలు ఇచ్చినట్లు తోపాజి అనంతకిషన్ వెల్లడించారు. భవిష్యత్‌లో పార్టీ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లడంతో పాటు, ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా క్షేత్రస్థాయిలో మరింత చురుగ్గా పనిచేయాలని సమావేశంలో చర్చించినట్లు తెలిపారు.ఈ సమావేశం పార్టీ కార్యక్రమాలపై సమీక్షతో పాటు, క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా జరిగినట్లు అనంతకిషన్ పేర్కొన్నారు.

## మైనారిటీలు, షెడ్యూల్ కులాల సంక్షేమానికి కమిటీలు కీలకం

**-శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**







**వికారాబాద్, ఆగస్టు 24, నేటి శుభోదయ :** హైదరాబాద్: శాసనసభ భవనంలోని స్పీకర్ ఛాంబర్‌లో శాసనమండలి మైనారిటీల సంక్షేమ కమిటీ, షెడ్యూల్ కులాల సంక్షేమ కమిటీల ప్రారంభ సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశానికి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ హాజరయ్యారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమిటీ చైర్మన్లు, సభ్యులను చైర్మన్, స్పీకర్, కార్యదర్శులు పుష్పగుచ్ఛాలతో అభినందించారు.ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో శాసనసభ కమిటీలకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ప్రభుత్వ శాఖల పనితీరును సమీక్షిస్తూ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు సమర్థవంతంగా చేరేలా చూడటంలో కమిటీలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించి, అవసరమైన సలహాలు, సూచనలు ప్రభుత్వానికి అందించాలని సూచించారు.మైనారిటీల విద్య, ఉపాధి, ఆరోగ్యం, సామాజిక సంక్షేమానికి సంబంధించిన అంశాలను సమగ్రంగా పరిశీలించి, ప్రభుత్వ పథకాల ద్వారా వారికి పూర్తి స్థాయిలో ప్రయోజనాలు అందేలా కమిటీ పనిచేయాలని అన్నారు. షెడ్యూల్ కులాల సంక్షేమ పథకాల అమలులో లోటుపాట్లను క్షేత్రస్థాయి పర్యటనలతో గుర్తించి, అధికారుల నుంచి అవసరమైన సమాచారాన్ని సేకరించి ప్రభుత్వానికి తగిన సూచనలు చేయాలని సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు అనుగుణంగా నిధుల ఖర్చుపై సమగ్ర వివరాలను సేకరించాలని తెలిపారు.శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ తాను 2008లో షెడ్యూల్ కులాల సంక్షేమ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించినట్లు గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రం ఎప్పటినుంచో గంగా–జమున తెహజీబ్‌కు ప్రతీకగా నిలుస్తోందని, హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు, ఇతర మైనారిటీ వర్గాల ప్రజలు పరస్పర ప్రేమ, విశ్వాసాలతో కలిసి జీవిస్తున్నారని అన్నారు.రాష్ట్ర జనాభాలో షెడ్యూల్ కులాల జనాభా సుమారు 18 శాతం ఉందని పేర్కొన్న ఆయన, వారి అభ్యున్నతి, సంక్షేమానికి కమిటీ ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. షెడ్యూల్ కులాల ప్రాథమిక అవసరాలను గుర్తించి, వాటి పరిష్కారానికి అవసరమైన ప్రణాళికలను రూపొందించాలని సూచించారు. కమిటీ సభ్యులు తమ అనుభవం, అవగాహనతో అధికారులతో సమన్వయం చేసుకుని పనిచేస్తూ మైనారిటీలు, షెడ్యూల్ కులాలు, వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో మైనారిటీల సంక్షేమ కమిటీ చైర్మన్ తోట లక్ష్మీకాంత రావు, సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, కాలేరు వెంకటేష్, పాయల్ శంకర్, ఎస్సీ సంక్షేమ కమిటీ చైర్మన్ మేడిపల్లి సత్యం, సభ్యులు వెడ్మ బొజ్జు, కేఆర్ నాగరాజు, కవ్వంపల్లి సత్యనారాయణ, విజయుడు, శ్రీపాల్ రెడ్డి, బస్వరాజు సారయ్యతో పాటు శాసన పరిషత్ కార్యదర్శి డాక్టర్ వి. నరసింహాచార్యులు, శాసనసభ కార్యదర్శి రేండ్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620

# బకాయిలు చెల్లించండి, లేదంటే సమరమే

- 22ఏ భూములపై సమాధానం చెప్పాలి
- పెద్ద సంస్థలకు భూముల కేటాయింపులపై శ్వేతపత్రం విడుదల చేయాలి
- జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించకపోతే ఆందోళన
- రేవంత్ సర్కారుపై నెల్లూరి కోటేశ్వరరావు ధ్వజం



**ఖమ్మం, ఆగస్టు 24, నేటి శుభోదయ :** విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ రాష్ట్రవ్యాప్త ఆందోళనకు సిద్ధమవుతోందని ఆ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు ప్రకటించారు. పేద, మధ్యతరగతి విద్యార్థుల ఉన్నత విద్యకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం బకాయిలను పేరుకుపోయేలా చేయడం దురదృష్టకరమని విమర్శించారు. ఇదే సమయంలో ఖమ్మం జిల్లాలో చర్చనీయాంశంగా మారిన 22ఏ నిషేధిత భూముల వ్యవహారంపైనా ప్రభుత్వాన్ని నిలదీశారు. సామాన్యుల భూములు నిషేధిత జాబితాలో చిక్కుకుంటుంటే పెద్ద సంస్థలకు భూముల కేటాయింపులు ఏ నిబంధనల ప్రకారం జరుగుతున్నాయో ప్రభుత్వం ప్రజలకు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.ఖమ్మంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కోటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పాలనపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు సుమారు రూ.15 వేల కోట్లకు చేరాయని ఆయన పేర్కొన్నారు. ఫీజులు చెల్లించలేక విద్యార్థులు, తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారని, మరోవైపు కళాశాలల యాజమాన్యాలు బకాయిల కోసం ఒత్తిడి చేయడంతో విద్యార్థుల చదువులు, భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే బకాయిలను విడుదల చేసి విద్యార్థులకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. ఫీజు బకాయిల విడుదల కోసం బీజేపీ మాజీ ఎమ్మెల్సీ ఎన్. రాంచందర్‌రావు చేపట్టిన నిరాహార దీక్షకు ఖమ్మం జిల్లా బీజేపీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన రాకపోతే ఖమ్మం నుంచి నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులతో కలిసి హైదరాబాద్‌కు తరలివెళ్లి ఆందోళనలో పాల్గొంటామని స్పష్టం చేశారు. అవసరమైతే ఈ సమస్యను జిల్లాలోనూ ప్రజా ఉద్యమంగా మలుస్తామని హెచ్చరించారు.--- హామీలు ఏమయ్యాయి?ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని కోటేశ్వరరావు ఆరోపించారు. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువత, రుణమాఫీ కోసం ఆశగా ఎదురుచూస్తున్న రైతులు, పంటల కొనుగోళ్లలో సమస్యలు ఎదుర్కొంటున్న అన్నదాతలు, ఉపాధి అవకాశాల కోసం చూస్తున్న నిరుద్యోగుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమలు, ఉపాధి కల్పన విషయంలో స్పష్టమైన కార్యాచరణ కనిపించడం లేదని విమర్శించారు.ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు ఇంకా పరిష్కారానికి నోచుకోలేదని అన్నారు. ముఖ్యంగా రెవెన్యూ శాఖకు సంబంధించిన సమస్యలు సామాన్యులకు తీవ్ర భారంగా మారుతున్నాయని పేర్కొన్నారు.--- 22ఏ జాబితాపై సమాధానం చెప్పాలి22ఏ నిషేధిత భూముల జాబితా వ్యవహారంలో సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కోటేశ్వరరావు ఆరోపించారు. భూములు కొనుగోలు చేసి, రిజిస్ట్రేషన్లు పూర్తిచేసుకున్న తర్వాత కూడా రికార్డుల్లో తలెత్తుతున్న వివాదాల కారణంగా ప్రజలు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందన్నారు. భూముల రికార్డులపై పూర్తి పారదర్శకత తీసుకురావాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందని స్పష్టం చేశారు.సామాన్యుల భూములకు ఆంక్షలు విధిస్తున్న ప్రభుత్వం పెద్ద సంస్థలకు భూముల కేటాయింపుల్లో ఏ విధానాన్ని అనుసరిస్తోంది? అని ఆయన ప్రశ్నించారు. ఫీనిక్స్ తదితర సంస్థలకు భూముల కేటాయింపులపై పూర్తి వివరాలను ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. భూముల స్వభావం, కేటాయింపు విధానం, అనుసరించిన నిబంధనలు, ప్రభుత్వానికి జరిగిన ప్రయోజనం తదితర అంశాలపై స్పష్టత ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ, అటవీ, దేవాదాయ భూముల విషయంలోనూ సమగ్ర పరిశీలన జరపాలని అన్నారు.22ఏ భూముల వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. భూముల విషయంలో సామాన్యులకు ఒక న్యాయం, పెద్ద సంస్థలకు మరో న్యాయం ఉండకూడదని ఆయన అన్నారు.--- – జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై ఇక పోరాటమేఖమ్మం జిల్లాలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు అంశాన్ని కూడా కోటేశ్వరరావు ప్రస్తావించారు. అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించే ప్రక్రియను ప్రభుత్వం ఇకనైనా వేగవంతం చేయాలని కోరారు. ఏళ్లుగా సమస్య పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న జర్నలిస్టుల సమస్యను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు.ఇళ్ల స్థలాల సమస్యపై ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకోకపోతే జర్నలిస్టుల తరపున బీజేపీ ప్రత్యక్ష ఆందోళనకు దిగుతుందని స్పష్టం చేశారు. అవసరమైతే న్యాయపరమైన పోరాటాన్ని కూడా కొనసాగిస్తామని తెలిపారు.విద్యార్థుల ఫీజు బకాయిలు, 22ఏ భూముల వ్యవహారం, జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తే బీజేపీ ప్రజల పక్షాన మరింత ఉధృతంగా పోరాటం చేస్తుందని హెచ్చరించారు.ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వర్లు, నాయకులు మందడపు సుబ్బారావు, కృష్ణయ్య, రుద్రగాని మాధవ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలం

## - టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి దామోదర్ రాజనరసింహా

**సంగారెడ్డి , ఆగస్టు 24, నేటి శుభోదయ :**

★ ఉమ్మడి మెదక్ జిల్లా పీఏసీ సమావేశంలో బీఆర్ఎస్, బీజేపీలపై విమర్శనాస్త్రాలు – ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపుకాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే ప్రధాన బలమని, పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు భవిష్యత్తులో తగిన గుర్తింపు, పదవులు దక్కుతాయని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ స్పష్టం చేశారు.సోమవారం మెదక్ పట్టణంలోని వినాయక ఫంక్షన్ హాల్ లో జరిగిన ఉమ్మడి మెదక్ జిల్లా పీఏసీ సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సమావేశానికి మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి హన్మంతరావు, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనపై తీవ్ర విమర్శలు చేశారు. పదేళ్ల పాలనలో ఏం చేశారో మాజీ మంత్రి హరీష్ రావు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూకబ్జాలు, అవినీతి ప్రజలకు ఇంకా గుర్తున్నాయన్నారు. సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారాలు, మార్ఫింగ్ వీడియోలను ప్రచారం చేస్తున్నారని, వాటిని ప్రజలు నమ్మవద్దని సూచించారు.గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగులకు నెలలో 20వ తేదీ వరకు కూడా జీతాలు అందని పరిస్థితి ఉండేదని, తమ ప్రభుత్వం ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తోందని తెలిపారు. మల్లన్నసాగర్ ప్రాజెక్టు విషయంలో రైతులపై కేసులు పెట్టిన విషయాన్ని ప్రజలు మరిచిపోలేదన్నారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపైనా ఆయన విమర్శలు గుప్పించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఎన్ని ఉద్యోగాలు కల్పించారో బీజేపీ ఎంపీ రఘునందన్ రావు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. కొత్త ఉద్యోగాలు కల్పించకపోగా ఉన్న ఉద్యోగాలను తొలగించారని, కాంగ్రెస్ హయాంలో ఏర్పాటైన పలు కంపెనీలను అదానీ, అంబానీలకు అప్పగించారని ఆరోపించారు.తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని చెప్పారు. పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తున్నామని, అర్హులైన పేదలు ఇల్లు లేకుండా ఉండకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు.



పేద పిల్లల కోసం ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నిర్మిస్తున్నామని, విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీలో ప్రజాస్వామ్యానికి ప్రాధాన్యత ఉందని, బీఆర్ఎస్ లో రాజయ్య, ఈటల రాజేందర్ వంటి నేతలను అన్యాయంగా తొలగించారని విమర్శించారు. పార్టీ నియమావళిని ఉల్లంఘిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ – ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ విషయంలో కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని, అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు ఉండేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం మంత్రి దామోదర్ రాజనరసింహ మాట్లాడుతూ.. తాము ఈ స్థాయిలో ఉన్నామంటే అందుకు కార్యకర్తల కృషే కారణమని, కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కార్యకర్తలు ఎంతో కష్టపడ్డారని, భవిష్యత్తులోనూ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చే లక్ష్యంతో సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఎస్ఐఆర్ ప్రక్రియ ద్వారా తమ ఓట్లను తామే పరిరక్షించుకోవాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. ప్రభుత్వం, పార్టీ సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, పార్టీకి నష్టం కలిగించే వర్గాలను ప్రోత్సహిస్తే ఎంతటి వారినైనా సహించేది లేదని హెచ్చరించారు.ది.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని ప్రారంభించిన మేదినిపూర్ గ్రామ పంచాయతీ పాలకవర్గం



**కుకునూర్ పల్లి, ఆగస్టు 24, నేటి శుభోదయ :** సిద్దిపేట జిల్లా కుకునూర్ పల్లి మండలం మేదినిపూర్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన కొత్త స్మార్ట్ క్యూ ఆర్ కోడ్  రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా ప్రారంభమైంది. గ్రామ సర్పంచ్ బూర్గు మధుమోహన్, ఉప సర్పంచ్ చింతల నాగరాజు ప్రత్యేక చొరవతో, పంచాయతీ కార్యదర్శి, పాలకవర్గ సభ్యులందరితో కలిసి అర్హులైన లబ్ధిదారులకు స్వయంగా స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉప సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఇప్పటికే కొంతమంది లబ్ధిదారులకు కార్డులను అందజేయడం జరిగిందని తెలిపారు. కార్డులు రాని మిగిలిన వారు కూడా తమ పాత రేషన్ కార్డు లేదా కుటుంబ సభ్యుల ఆధార్ కార్డ్ జిరాక్స్ పత్రాలతో పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి, తమ కొత్త స్మార్ట్ కార్డులను సకాలంలో పొందాలని వారు కోరారు. గ్రామ ప్రజలందరూ ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నవనీత, వార్డు సభ్యులు బూర్గు భాగ్య, తుమ్మ కరుణాకర్, పిష్కా సాగర్, సంగ చందు, బూర్గు నవీన్, సంగ రేఖరాణి, ఎరువ సుశీల, జీపీఓ బాల్నర్సయ్య మరియు గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జాతీయ రైతు నాయకులు సారంపల్లి మల్లారెడ్డి కి విప్లవ జోహార్లు : నల్లమల

**ఖమ్మం, ఆగష్టు 24, నేటి శుభోదయ :** ఉభయ తెలుగు రాష్ట్రాల రైతాంగానికి మల్లారెడ్డి చేసిన సేవలు మరువలేనివి రెండు దశాబ్దాల కాలం ఆయన తో కలిసి అనేక రైతు ఉద్యమాలలో ప్రత్యక్షం పాల్గొనే అవకాశం నాకు కలిగింది. రైతాంగ సమస్యల పట్ల ఆయన కు ఉన్న అవగాహన అపారమైనది.మల్లారెడ్డి  మరణం ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల రైతులకు తీరని లోటు.తన జీవితం అంతా రైతుల పక్షాన నిలబడి పోరాడి అకాల మరణం పొందిన మల్లారెడ్డి కి జోహార్లు అర్పిస్తూ ఆయన కుటుంభ సభ్యుల కు నా ప్రగాఢ సానుభూతిని ప్రకటిస్తున్నాను అని నల్లమల వెంకటేశ్వర రావు అగ్రి– హార్టికల్చర్ సొసైటీ ముఖ్య సలహాదారు తెలిపారు.

# సమయపాలన పాటించని మెనూ

- అమలు చేయని గిరిజన సంక్షేమ శాఖ హాస్టల్ వార్డెన్ జనార్ధన్ పై చర్యలు తీసుకోవాలి
- హాస్టల్స్ పై జిల్లా అధికారులు పర్యవేక్షణ చేయాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజు, ప్రవీణ్




**ఖమ్మం, ఆగష్టు 24, నేటి శుభోదయ :** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ శ్రీనివాస రెడ్డి  కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష,  కార్యదర్శులు రాజు, ప్రవీణ్ మాట్లాడుతూ ఖమ్మం నగర కేంద్రంలోని గిరిజన సంక్షేమ శాఖ పోస్ట్మెట్రిక్ హాస్టల్ లో విధులు నిర్వహిస్తున్న వార్డెన్ జనార్ధన్ సమయపాలన పాటించకుండా తనకు ఇష్టం వచ్చినప్పుడు హాస్టల్ కు వచ్చి వెళ్తా ఉన్నాడని. కనీసం విద్యార్థులు ఎంతమంది హాస్టల్లో ఉన్నారు. వారికి భోజనం వండేదానికోసం గాని టిఫిన్ పెట్టేదాని కోసం గానీ ఏం సరుకులు ఇవ్వాలి ఏం కూరగాయలు ఇవ్వాలి అనేటువంటిది పట్టించుకునే దుస్థితి కూడా లేదని అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ ఇచ్చినటువంటి మెనూ కూడా పాటించకుండా తనకు ఇష్టం వచ్చిన పద్ధతిలో విద్యార్థులకు వండి పెడుతూ ఉన్నటువంటి పరిస్థితి హాస్టల్ లో ఉందని ఖమ్మం డివిజన్ కు సంబంధించిన ఏటీడీవో అదేవిధంగా జిల్లా డిడి పర్యవేక్షణ లోపం వల్లనే ఇలా వార్డెన్స్ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని తరచుగా హాస్టల్స్ పై అధికారుల పర్యవేక్షణ ఉంటే వార్డెన్లు సరైన పద్ధతిలో పనిచేస్తారని మెనూ అమలు పరుస్తారని అధికారులు తక్షణమే నిర్లక్ష్యం వీడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డివిజన్ అధ్యక్షులు త్రినాథ్, డివిజన్ నాయకులు శ్యామ్, లోహిత్ కుమార్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## వర్క్ వేగవంతం చేయాలని ప్రజావాణిలో సిఎం కు వినతిపత్రం అందజేసిన జేఏసీ 23 కాలనీల ప్రతినిధులు

- 23 కాలనీల తాగునీటి సమస్య పరిష్కారానికి ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి చర్యలు



**నాగోల్; ఆగస్టు 24, నేటి శుభోదయ :** హైదరాబాద్: JAC 23 కాలనీల పరిధిలో నెలకొన్న తాగునీటి సమస్యను శాశ్వతంగా ప రిష్కరించేందుకు చర్యలు వేగవంతమవుతున్నాయి.గత నెల 18వ తేదీన JAC 23 కాలనీల తాగునీటి సమస్య పరిష్కారం కోసం మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటల రాజేందర్ అన్న గారి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో 23 కాలనీల ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను ఎంపీ గారి దృష్టికి తీసుకెళ్లగా, త్వరలోనే రాక్ టౌన్ ప్రాంతంలో ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ నిర్మించి 23 కాలనీల తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని ఎంపీ శ్రీ ఈటల రాజేందర్ హామీ ఇచ్చారు.ఆ హామీ మేరకు తదుపరి చర్యల్లో భాగంగా JAC 23 కాలనీలకు చెందిన అసోసియేషన్ ప్రతినిధులు ఈరోజు వాటర్ వర్క్స్ చీఫ్ జనరల్ మేనేజర్ (CGM) శ్రీ నాగేంద్ర కుమార్ గారిని కలిసి వినతిపత్రం అందజేశారు.రాక్ టౌన్ ప్రాంతంలో ఉన్న ఓపెన్ ల్యాండ్స్‌ను వాటర్ బోర్డుకు కేటాయించే విధంగా మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో సమన్వయం చేసి, త్వరితగతిన ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని జేఏసీ ప్రతినిధులు సీజీఎం గారిని కోరారు.దీనిపై సీజీఎం. శ్రీ నాగేంద్ర కుమార్ సానుకూలంగా స్పందిస్తూ, ఈరోజే సంబంధిత అధికారులకు లేఖలు రాసి, అవసరమైన ప్రక్రియను వేగవంతం చేసి త్వరలోనే పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.23 కాలనీల ప్రజల తాగునీటి సమస్య పరిష్కారం కోసం ఎంపీ శ్రీ ఈటల రాజేందర్ ఇచ్చిన హామీ అమలుకు సంబంధించి ఈ చర్యలు ప్రారంభం కావడం పట్ల జేఏసీ 23 కాలనీల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించే వరకు JAC తరఫున నిరంతరం కృషి చేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జేఏసీ సభ్యులు ఎర్ర వినోద్ రెడ్డి, సాయిలు, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, జనార్దన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సంజీవ రెడ్డి, సంపత్ కుమార్, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేట బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న

### ఎంపీ ఈటల రాజేందర్



**కొత్తపేట ఆగస్టు 24, నేటి శుభోదయ :** ఎల్బీనగర్ నియోజకవర్గం కొత్తపేటలో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్తపేట మాజీ కార్పొరేటర్ పవన్, మహేందర్ యాదవ్, యాస్పల్ గౌడ్, సుందర్ నారాయణ తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మసీద్ బౌండరీ, కమిటీ హాల్ మంజూరుకు ఎమ్మెల్యే భూపతిరెడ్డికి వినతి



**నిజామాబాద్ రూరల్ సిరికొండ, ఆగస్టు 24, నేటి శుభోదయ :** గొప్ప్యతండా గ్రామంలోని మసీద్ బౌండరీ నిర్మాణం, కమిటీ హాల్ మంజూరు చేయాలని కోరుతూ మైనారిటీ తుర్కకాశ కమిటీ సభ్యులు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతిరెడ్డి గారిని కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామంలోని మసీద్‌కు అవసరమైన మౌలిక వసతుల కల్పనతో పాటు బౌండరీ నిర్మాణం, కమిటీ హాల్ ఏర్పాటు కోసం ప్రభుత్వ పరంగా సహకారం అందించాలని వారు ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతిరెడ్డికి సమస్యను వివరించి, మంజూరుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి, మైనారిటీ నాయకులు ఎస్.కే. కరీం, గ్రామ మసీద్ క్యాషియర్లు ఎస్.డి. చంద్, ఎస్.డి. రహీం, ఎస్.డి. అజ్జల్, మౌలిసాబ్ అబ్దుల్ హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యకు పరిష్కారం.. అధికారులకు అభినందనలు...

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 24, నేటి శుభోదయ :** భద్రాచలంలో అశోక్‌నగర్ 12వ వార్డు పరిధిలో దీర్ఘకాలంగా కొనసాగుతున్న విద్యుత్ లైన్ల సమస్యను పరిష్కరించిన విద్యుత్ శాఖ అధికారులకు 12వ వార్డు ప్రజల తరఫున ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్లు జనసేన 12వ వార్డు మహిళా నాయకురాలు ఆవుల స్వర్ణ తెలిపారు. సమస్య పరిష్కారానికి చొరవ చూపిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, సర్పంచ్ పూనెం కృష్ణలకు కూడా ఆమె కృతజ్ఞతలు తెలిపారు.12వ వార్డు మెయిన్ రోడ్డులో విద్యుత్ లైన్లు అత్యంత కిందకు వేలాడుతూ ప్రమాదకరంగా మారడంతో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే, సర్పంచ్‌తో పాటు విద్యుత్ శాఖ అధికారులకు పలుమార్లు వినతిపత్రాలు అందజేసినట్లు స్వర్ణ గుర్తుచేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను రాజకీయ కోణంలో చూడకుండా, ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజాప్రతినిధులు, విద్యుత్ అధికారులు స్పందించి యుద్ధప్రాతిపదికన పరిష్కరించడం అభినందనీయమన్నారు.ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ లైన్ల స్థానంలో 11 మీటర్ల ఎత్తు విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి సుదీర్ఘకాల సమస్యకు అధికారులు పరిష్కారం చూపారని తెలిపారు. త్వరలో వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో అశోక్‌నగర్, భూపతిరావు కొత్త కాలనీ తదితర ప్రాంతాల నుంచి వినాయక విగ్రహాల ఊరేగింపులు ఇదే మార్గంలో సాగనున్నందున విద్యుత్ లైన్ల సమస్య మరింత ఆందోళన కలిగించిందన్నారు.స్థానికుల విజ్ఞప్తి మేరకు సమస్యను జనసేన పార్టీ నాయకుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ప్రజాప్రతినిధులు, విద్యుత్ శాఖ అధికారులకు వినతిపత్రాల ద్వారా తెలియజేసినట్లు ఆమె పేర్కొన్నారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, గెలిచినా ఓడినా జనసేన ప్రజల మధ్యనే ఉంటుందని స్పష్టం చేశారు. భవిష్యత్తులో స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రజలతో కలిసి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని ఆవుల స్వర్ణ తెలిపారు.



## ఆకలితో పిల్లలు పాఠశాలకు వెళ్లొద్దు

### - మంథనిలో రూ.7.5 కోట్లతో సెంట్రలైజ్డ్ కిచెన్ ప్రారంభం

**మంథని, ఆగస్టు 24, నేటి శుభోదయ :** విద్యార్థులు ఆకలితో పాఠశాలకు వెళ్లకుండా పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. మంథనిలో సింగరేణి సీఎస్ఆర్ నిధులతో రూ.7.5 కోట్లతో ఏర్పాటు చేసిన సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌ను సోమవారం కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అల్పాహారంతో విద్యార్థుల ఆరోగ్యం, శారీరక ఎదుగుదలతో పాటు చదువుపై ఏకాగ్రత పెరుగుతుందన్నారు. కిచెన్‌లో గంటకు 10 వేల ఇడ్లీలు, 3 వేల దోసెలు, 5,600 పూరీలు తయారు చేసే సామర్థ్యం ఉందన్నారు. విద్యార్థులకు ప్రతిరోజూ విభిన్న రకాల అల్పాహారం అందించేలా మెనూ రూపొందించామని తెలిపారు. కొడంగల్‌లో అల్పాహార పథకం అమలుతో విద్యార్థుల హాజరు 21 శాతం పెరిగిందని మంత్రి పేర్కొన్నారు. మంథనిలోనూ ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తామని చెప్పారు.కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ.. విద్యార్థుల ఆరోగ్యం, హాజరు, విద్యా ప్రమాణాల మెరుగుదలకు అల్పాహార పథకం దోహదపడుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారం ఉచితంగా అందిస్తున్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మంథని ఆర్డీఓ సురేష్, మున్సిపల్ చైర్మన్ వి. శ్రీనివాస్, వైస్ చైర్మన్ సయేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకన్న, మున్సిపల్ కమిషనర్ మనోహర్, తహసీల్దార్ ఆరిపోద్దీన్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## నేటి శుభోదయ కథనానికి స్పందన.. గుంత పూడ్చి

### పరిసరాలు శుభ్రం చేసిన మున్సిపల్ అధికారులు

**వికారాబాద్ ఆగస్టు 24, నేటి శుభోదయ :** వికారాబాద్: అస్సాం బేకరీ వెనుక వీధిలో గుంత కారణంగా స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై శుభోదయ పత్రికలో ప్రచురితమైన కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. సమస్యను గుర్తించిన అధికారులు వెంటనే అక్కడికి చేరుకుని గుంతను పూడ్చివేయడంతో పాటు పరిసరాల్లో పేరుకుపోయిన చెత్త, వ్యర్థాలను తొలగించి శుభ్రం చేశారు.గుంత పూడ్చడంతో ఇబ్బందులు తొలగడంతో పాటు దోమలు, దుర్వాసన వంటి సమస్యలు తగ్గే అవకాశం ఉందని స్థానికులు తెలిపారు. సమస్యను అధికారుల దృష్టికి



తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా చేసినందుకు స్థానికులు శుభోదయ పత్రికకు కృతజ్ఞతలు తెలిపారు.ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం వాటి పరిష్కారానికి కృషి చేయడం పత్రికల సామాజిక బాధ్యతలో భాగమని ఈ ఘటన మరోసారి చాటిచెప్పింది.


నేటి శుభోదయ
వాటర్ వర్క్స్ నిర్లక్ష్యంతో డంపింగ్‌గా మారిన గుంత

## ప్రజావాణికి అధికారులు డుమ్మా.. ప్రజల సమస్యలు పట్టించుకునేదెవరు?

**వికారాబాద్, ఆగస్టు 24 , నేటి శుభోదయ :** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల: మండల పరిషత్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు సమయపాలనతో హాజరై ప్రజల సమస్యలను స్వీకరించి పరిష్కరించాల్సి ఉన్నప్పటికీ, అధికారులు సమయానికి హాజరు కాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సోమవారం ప్రజావాణికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి తమ సమస్యలు, ఫిర్యాదులతో వచ్చిన ప్రజలు మండల పరిషత్ కార్యాలయంలో ఎదురు అధికారుల కోసం చాలాసేపు నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది.ప్రజావాణికి అధికారులు ఎప్పుడు వస్తారని కార్యాలయ సిబ్బందిని ప్రశ్నించగా, మండల పరిషత్ కార్యాలయం సూపరింటెండెంట్ నుంచి స్పష్టమైన సమాధానం రాకపోవడం ప్రజలను మరింత ఆశ్చర్యానికి గురిచేసింది. ఎవరెవరు ఏ పనులపై బయటకు వెళ్లారనే వివరాలు తనకు తెలియవని సమాధానం ఇచ్చినట్లు ప్రజలు తెలిపారు.ప్రతి వారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికే అధికారులు సమయానికి హాజరు కాకపోతే ప్రజల సమస్యలు ఎలా పరిష్కారమవుతాయని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించాల్సిన ప్రజావాణికి ఉన్నతాధికారులు అందుబాటులో లేకపోవడంతో కిందిస్థాయి సిబ్బందితోనే ప్రజలు తమ సమస్యలు చెప్పుకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లాల్సిన ప్రజావాణి కార్యక్రమం అధికారుల గైర్హాజరుతో ప్రయోజనం లేకుండా పోతోందని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా సమయానికి హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.



# కాసు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం : హాజరైన ఎమ్మెల్యే కసిరెడ్డి

- **తలకొండపల్లిలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేసిన ప్రతి కార్యకర్తకు ధన్యవాదాలు అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ రెడ్డి**



**తలకొండపల్లి, ఆగస్టు 24, నేటి శుభోదయ :** కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలందరూ ఐక్యంగా కృషి చేయాలని కల్వకుర్తి శాసనసభ్యుడు కసిరెడ్డి నారాయణరెడ్డి పిలుపునిచ్చారు.సోమవారం తలకొండపల్లి మండల కేంద్రంలోని శతాబ్ది టౌన్‌షిప్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ చేరవేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందుతాయని, క్షేత్రస్థాయిలో ప్రజలకు అండగా నిలవాలని సూచించారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందని, కార్యకర్తలు ఎవరూ నిరాశ చెందవద్దని భరోసా ఇచ్చారు. భవిష్యత్తులో అందరికీ తగిన పదవులు వస్తాయన్నారు. ప్రతిపక్షాలు చేసే విమర్శలను, అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని పిలుపునిస్తూ కార్యకర్తల్లో జోష్ నింపారు.ఎమ్మెల్యే దృష్టికి స్థానిక సమస్యలు:ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాలకు చెందిన పార్టీ కార్యకర్తలు, నాయకులు తమ ప్రాంతాల్లోని పెండింగ్ సమస్యలను, ప్రజా అవసరాలను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ.. సమస్యలన్నింటినీ ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తానని, అధికారులతో మాట్లాడి నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మాజీ అధ్యక్షులు,బ్లాక్ కాంగ్రెస్ ముఖ్య నాయకులు,మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్టు రైతులకు సవరించిన పరిహారం చెల్లించాలి.

- **పక్క గ్రామాలతో సమానంగా పరిహారం ఇవ్వాలని ఏన్కూర్ తహాశీల్దార్‌కు బురద రాఘవాపురం రైతుల వినతి**
- **పాత రేట్లతో భూములు ఇచ్చేది లేదని స్పష్టీకరణ**



**ఏన్కూర్, ఆగస్టు 24, నేటి శుభోదయ :**
సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు భూసేకరణలో తమకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, పక్క గ్రామాల రైతులతో సమానంగా సవరించిన మార్కెట్ విలువ ప్రకారం పరిహారం చెల్లించాలని ఖమ్మం జిల్లా ఏన్కూర్ మండలం, సూర్యతండా పంచాయతీ పరిధిలోని బురద రాఘవాపురం రెవెన్యూ గ్రామానికి చెందిన రైతులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఏన్కూర్ మండల తహాశీల్దార్‌కు రైతులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వినతి పత్రంలోని అంశాలను రైతులు వెల్లడించారు...సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కొరకు 2020లో తమ వ్యవసాయ భూములను భూసేకరణకు ప్రతిపాదించారని రైతులు తెలిపారు. అప్పటి మార్కెట్ విలువ ఆధారంగా పరిహారం నిర్ణయించి, రికార్డుల్లో భూములను సాగునీటి శాఖకు బదిలీ చేసినప్పటికీ, ఇప్పటివరకు తమకు ఎలాంటి పరిహారం చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పరిహారం చెల్లింపులో జాప్యం జరగడంతో, జిల్లా యంత్రాంగం ఆ భూములను తిరిగి అసలు రైతుల పేర్లకే పునరుద్ధరించి రెవెన్యూ రికార్డులను యథాస్థితికి తీసుకువచ్చిందని పేర్కొన్నారు.భూముల భౌతిక స్వాధీనం ఎప్పుడూ ప్రభుత్వానికి అప్పగించబడలేదని, నేటికీ ఆ భూములు తమ ఆధీనంలోనే ఉండి సాగు చేసుకుంటూ జీవిస్తున్నామని తెలిపారు. పరిహారం చెల్లించకపోవడం, స్వాధీనం జరగకపోవడంతో గతంలో జారీ చేసిన అవార్డు (Rc.No.C/72/2020, dt. 17-02-2021) ఆచరణలో అమలు కాలేదని స్పష్టం చేశారు.వివక్ష చూపిస్తున్నారంటూ ఆవేదన:ఇటీవల ప్రభుత్వం భూముల మార్కెట్ విలువలను సవరించిందని, ఇదే ప్రాజెక్టు కింద ఉన్న పక్క గ్రామాల రైతులకు సవరించిన మార్కెట్ విలువ ప్రకారం పరిహారం మంజూరు చేశారని రైతులు తెలిపారు. కానీ తమకు మాత్రం 2020 నాటి పాత పరిహారం రేట్లతోనే భూములు అప్పగించాలని కోరడం అన్యాయమని, ఇది సమానత్వ సూత్రాలకు విరుద్ధమని మండిపడ్డారు.సవరించిన పరిహారం ఇస్తేనే భూములు ఇస్తాం:వ్యవసాయమే తమ కుటుంబాలకు ఏకైక జీవనాధారమని, పాత రేట్లతో భూములను ప్రభుత్వానికి అప్పగించడానికి సిద్ధంగా లేమని రైతులు తేల్చిచెప్పారు. అయితే, పక్క గ్రామాల రైతులకు అమలు చేసిన విధంగానే ప్రస్తుత మార్కెట్ విలువను పరిగణనలోకి తీసుకుని పరిహారాన్ని సవరించి చెల్లిస్తే, ప్రభుత్వానికి పూర్తిగా సహకరించి భూములను అప్పగిస్తామని స్పష్టం చేశారు.తమ వినతిని సానుభూతితో పరిశీలించి, తమకు తెలియకుండా భూములను ఎటువంటి బదిలీలు చేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని, న్యాయబద్ధమైన పరిహారం అందేలా చూడాలని తాహసిల్దార్ శేషగిరిరావు ను బురద రాఘవాపురం ప్రభావిత రైతులు కోరారు.

# 26న 'కన్నీళ్ల సాగరం' పుస్తకావిష్కరణ

- **మల్లన్న సాగర్ నిర్వాసితుల వేదనకు అక్షర రూపం**
- **హాజరు కానున్న కోదండరాం**
- **గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీలో కరపత్రం విడుదల**



**గజ్వేల్, ఆగస్టు 24 , నేటి శుభోదయ :**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ మల్లన్న సాగర్ నిర్వాసితుల వేదనకు అక్షర రూపంగా వస్తున్న కన్నీళ్ల సాగరం పుస్తకాన్ని ఆగస్టు 26న బుధవారం గజ్వేల్ ఆర్అండ్ఆర్ కాలనీలో ఆవిష్కరించినట్లు మల్లన్న సాగర్ నిర్వాసితులు సామాజిక కార్యకర్త పుస్తక రచయిత పులిరాజు పేర్కొన్నారు. సోమవారం గజ్వేల్ లోని ఆర్అండ్ఆర్ కాలనీ ఏటిగడ్డ కిష్టాపూర్ లో కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పులి రాజు మాట్లాడుతూ మల్లన్న సాగర్ ప్రాజెక్టు నిర్మాణంతో సుమారు పదేళ్ల క్రితం 14 గ్రామాలు ముంపునకు గురవుతాయన్న వార్త ఆయా గ్రామాల్లోనీ ప్రజలలో తీవ్ర ఆందోళనకు దారితీసిందన్నారు. “మల్లన్న సాగర్ వద్దు.. మా ఊరు మాకే ముద్దు” అనే నినాదంతో పద్నాలుగు గ్రామాల ప్రజలు ఏకతాటిపైకి వచ్చి తమ గ్రామాలు, భూములు, ఇళ్లు కాపాడుకునేందుకు పోరాటం చేశారనీ గుర్తు చేశారు. అయితే చివరకు ప్రాజెక్టు నిర్మాణం నేపథ్యంలో నిర్వాసిత గ్రామాల ప్రజలు తమ పుట్టిన ఊర్లు,భూములు, పొలాలు, ఇళ్లు, ఆత్మీయ అనుబంధాలను వదులుకోవాల్సి వచ్చిందనీ, కళ్లముందే సొంత ఇళ్లను కూల్చివేస్తున్న దృశ్యాలను చూస్తూ నిర్వాసితులు తీవ్ర ఆవేదనకు గురయ్యారనీ, పరిహారం విషయంలోనూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ, సొంత గ్రామాలను వదిలి గజ్వేల్ సమీపంలోని ఆర్అండ్ఆర్ కాలనీలకు తరలివచ్చారనీ చెప్పారు. సొంత గ్రామాల్లో రైతులుగా జీవించిన అనేక కుటుంబాలు నేడు ఆర్అండ్ఆర్ కాలనీల్లో కూలీ పనులపై ఆధారపడి జీవించాల్సి వస్తుందని నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారనీ గ్రామాలు కోల్పోయిన తర్వాత తమ జీవన విధానంలో వచ్చిన మార్పులు, ప్రభుత్వాల వైఖరి, నిర్వాసితులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి కన్నీళ్లు, వేదనలను అక్షర రూపంలోకి మలుస్తూ రచయితలు సురకంటి రాజేందర్, పులి రాజు ‘కన్నీళ్ల సాగరం’ పేరుతో పుస్తకాన్ని రచించమన్నారూ.ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని ఆగస్టు 26న బుధవారం గజ్వేల్ ఆర్అండ్ఆర్ కాలనీ లోని వివిఎస్ విద్యానికేతన్ లో నిర్వహిస్తున్నట్లు పులి రాజు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏం ఎల్ సి ప్రొఫెసర్ కోదండరాం, టియుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఖాజా విరాహత్ అలీ, సామాజిక కార్యకర్త కే. సజయ, బహుజన యుద్ధనౌక ఏపూరి సోమన్న, ఆర్ అండ్ ఆర్ కాలనీకి చెందిన డాక్టర్ సూర్యప్రకాశ్ రావు, DBF జాతీయ కార్యదర్శి పి. శంకర్ తదితరులు పాల్గొననున్నారు.మల్లన్న సాగర్ నిర్వాసితుల జీవన పోరాటం, వారి అనుభవాలు, వేదనలకు అద్దం పట్టే ‘కన్నీళ్ల సాగరం’ పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ప్రజలు, నిర్వాసిత కుటుంబాలు, ఉపాధ్యాయులు, మేధావులు, రచయితలు, సామాజిక కార్యకర్తలు, పాత్రికేయులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బండ్ల స్వామి, వెంకట్ రెడ్డి, దాసరి కృష్ణ, ఉమ్మారెడ్డి,అరికెల రాములు, బోనగరి రామాగౌడ్, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పండగలను ప్రశాంతంగా జరుపుకోవాలి

## - వికారాబాద్ జిల్లా కుల్కచర్ల ఎస్ఐ రమేష్‌కుమార్




**వికారాబాద్, ఆగస్టు 24, నేటి శుభోదయ :** మిలాద్ ఉన్ నబీ పండుగ సందర్భంగా కుల్కచర్ల పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ రమేష్‌కుమార్ ఆధ్వర్యంలో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని హిందూ, ముస్లిం సోదరులు పరస్పర సోదరభావంతో పండగలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు.సమాజంలో శాంతి, సామరస్యాన్ని కాపాడేందుకు అన్ని వర్గాల ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. సమావేశంలో ముస్లిం నాయకులు రుక్మదీన్, జాఫర్, హబీబ్, ఆసిఫ్, ఖలీల్, ఖదీర్, రుక్కు, సలీం, షఫీ, రఫీ, బాబా, ఇమ్రాన్‌తో పాటు స్థానికులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భద్రతకు ప్రాధాన్యత.. కుంగిపోయిన స్ట్రామ్ వాటర్ క్యాచ్ పిట్‌కు తక్షణ చర్యలు - బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి




**గడ్డి అన్నారం; ఆగస్టు, 24, నేటి శుభోదయ :** గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని కమలానగర్ కాలనీ ప్రధాన హైవేలో కమల్ వాచ్ షోరూం సమీపంలో స్ట్రామ్ వాటర్ క్యాచ్ పిట్ కుంగిపోయి ప్రమాదకరంగా మారిన విషయం స్థానికుల ద్వారా బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి గారి దృష్టికి వచ్చింది.వెంటనే స్పందించిన బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి సంబంధిత అధికారులతో పర్యటించి.. ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.వారి సూచనల మేరకు అధికారులు వెంటనే స్పందించి కుంగిపోయిన క్యాచ్ పిట్‌ను పరిశీలించి మరమ్మతు చర్యలు చేపట్టారు. ప్రజల భద్రతకు ఇబ్బంది కలిగించే సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏ.ఈ సాయి, జలమండలి కాంట్రాక్టర్ శ్రీకాంత్, సూపర్వైజర్ ప్రశాంత్, సిబ్బంది నరేష్, నర్సింగ్, శివాజీ మరియు స్థానికులు ప్రేమ్, రాము, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# పాలమాకుల గ్రామంలో యూజీడి వర్క్స్ జిపి ఫండింగ్ 30 లక్షలు నిధులు ఎమ్మెల్యే సహకారంతో శంకుస్థాపన

## :గ్రామ సర్పంచ్ కట్కూరి కోటేశ్వర్ గౌడ్.



**రాజేంద్రనగర్,ఆగస్టు24, నేటి శుభోదయ :** శంషాబాద్ మండలంలోనే పాలమాకుల గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచడం జరుగుతుందని పలమాకుల సర్పంచ్ కట్కూరి కోటేశ్వర్ గౌడ్ తెలిపారు.సోమవారం శంషాబాద్ మండలంపాలమాకుల గ్రామంలో యూజీడి వర్క్స్ జిపి ఫండింగ్ నుంచి 30 లక్షలు నిధులతో ఎమ్మెల్యే సహకారంతో పాలమాకుల గ్రామ సర్పంచ్ కట్కూరి కోటేశ్వర్ గౌడ్,గ్రామ కార్యదర్శి పండరినాథ్,డిప్యూటీ సర్పంచ్ గూడెపు కుమార్ వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు నాయకులుతో కలిసి ప్రారంభించడం జరిగిందన్నారు.

# బంగారు మైసమ్మ తల్లి బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహణ

**కేశంపేట, ఆగస్టు24. నేటి శుభోదయ :** కేశంపేట మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో బంగారు మైసమ్మ తల్లి బోనాల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు, కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు తమ వాహనాలను అమ్మవారి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేయించి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామంలోని మహిళలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పల్లె ఆనంద్ కుమార్ మాట్లాడుతూ.. బంగారు మైసమ్మ తల్లి ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. అమ్మవారి కృపతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ప్రతి సంవత్సరం గ్రామంలో బోనాల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. గ్రామ ప్రజలంతా ఐకమత్యంతో ఉత్సవాల్లో పాల్గొనడం అభినందనీయమని పేర్కొన్నారు.బోనాల సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తుల కోసం గ్రామ పెద్దలు, యువకులు పలు ఏర్పాట్లు చేశారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# నేడు ఏన్కూర్ చేరుకోనున్న జర్నలిస్టుల పాదయాత్ర

**ఏన్కూర్, ఆగస్టు24, నేటి శుభోదయ :** జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించడంతో పాటు వారి ఇతర సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర మూడో రోజైన మంగళవారం నాడు ఏన్కూర్ మండల కేంద్రానికి చేరుకోనుంది. జర్నలిస్టుల హక్కుల సాధనే లక్ష్యంగా సాగుతున్న ఈ యాత్ర అనంతరం మండల ఎంపీడీవో, ఎమ్మార్వోలకు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేయనున్నట్లు టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు ఖదీర్, శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని విలేకరులంతా పెద్ద ఎత్తున పాల్గొని పాదయాత్రను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.





# అటవీశాఖ సిబ్బందికి నేర పరిశోధన,కేసుల దర్యాప్తుపై ఒక్కరోజు శిక్షణ : పోలీస్ కమీషనర్ వెల్లడి

**నిజామాబాద్, ఆగస్ట్ 24 , నేటి శుభోదయ :** నిజామాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అటవీశాఖ సిబ్బందికి నేర పరిశోధన,కేసుల దర్యాప్తు,కోర్టు విచారణలో సమర్థవంతమైన ప్రాసిక్యూషన్‌కు సంబంధించిన అంశాలపై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం పోలీస్ కమీషనర్ కమాండ్ కంట్రోల్ హాల్ యందు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అటవీశాఖ అధికారులు,సిబ్బందికి కేసుల దర్యాప్తును శాస్త్రీయంగా,సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ పూర్తి చేయాల్సిన విధానాలపై అవగాహన కల్పించారు.కేసు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ దశ నుంచి దర్యాప్తు పూర్తి చేసి చార్జిషీట్ దాఖలు చేసే వరకు ప్రతి దశలో సత్వర చర్యలు తీసుకోవడం,నేరానికి సంబంధించిన ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించడం,నిందితులపై నేరం రుజువయ్యేలా పక్కా ఆధారాలను సేకరించడం వంటి అంశాలను వివరించారు.అలాగే భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (BNSS),2023లోని దర్యాప్తు,సాక్షుల విచారణ, శోధనలు,కేసులను మేజిస్ట్రేట్‌కు పంపడం,దర్యాప్తు పూర్తయిన అనంతరం నివేదిక సమర్పించడం వంటి నిబంధనలను సమర్థవంతంగా అమలు చేసే విధానాలపై శిక్షణ ఇచ్చారు.BNSSలో దర్యాప్తుకు సంబంధించిన సెక్షన్లు 176 నుంచి 193 వరకు,అలాగే సమన్లు,వారెంట్ల అమలుకు సంబంధించిన నిబంధనలు పొందుపరచబడ్డాయి.సాంకేతిక మరియు శాస్త్రీయ ఆధారాల ప్రాధాన్యతపై కూడా ప్రత్యేకంగా వివరించారు.నేర స్థలంలో లభించే భౌతిక ఆధారాలు,డిజిటల్ ఆధారాలు,ఫోటోలు,వీడియోలు,సీసీటీవీ ఫుటేజీ తదితరాలను నిబంధనల ప్రకారం సేకరించి,వాటి సమగ్రతను కాపాడుతూ కేసు దర్యాప్తులో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.నేరానికి సంబంధించిన వస్తువులు,నమూనాలను ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ (FSL)కు నిబంధనల ప్రకారం సురక్షితంగా పంపించడం,సరైన ప్యాకింగ్,లేబులింగ్,సీల్,డాక్యుమెంటేషన్,చైన్ ఆఫ్ కస్టడీ వంటి అంశాల్లో జాగ్రత్తలు పాటించడం ద్వారా కోర్టులో సాక్ష్యాల విలువను కాపాడుకోవాలని వివరించారు.అదేవిధంగా కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల్లో సాక్షులకు సమన్లు,నిందితులకు వారెంట్లు సకాలంలో అమలు చేయడం,వాటి అమలుపై నిరంతరం పర్యవేక్షణ చేయడం,కోర్టు విచారణకు అవసరమైన సాక్షులను సమయానికి హాజరుపరచడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.కేసు నమోదు చేయడం మాత్రమే కాకుండా,నేరం కోర్టులో నిరూపితమై నిందితుడికి చట్ట ప్రకారం శిక్ష పడే విధంగా దర్యాప్తు నాణ్యతను పెంచుకోవడం ప్రతి దర్యాప్తు అధికారికి ప్రధాన లక్ష్యం కావాలని పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య సూచించారు.అటవీ నేరాలకు సంబంధించిన కేసుల్లో పోలీస్,అటవీశాఖల మధ్య సమన్వయం,శాస్త్రీయ దర్యాప్తు,సాంకేతిక పరిజ్ఞానం వినియోగం,న్యాయపరమైన ప్రక్రియలపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా కేసుల దర్యాప్తు మరింత పటిష్టంగా,వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ ఒక్కరోజు శిక్షణ కార్యక్రమంలో ఎఫ్ఐఆర్ నమోదు నుంచి చార్జిషీట్ దాఖలు,సాక్ష్యాల సేకరణ,FSL నివేదికలు,కోర్టు ప్రక్రియలు,సమన్లు–వారెంట్ల అమలు తదితర అంశాలపై అటవీ శాఖ సిబ్బందికి ప్రాయోగిక అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సి.సి.ఆర్.బి ఏసిపి బి.గురు నాయుడు,సి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ ఆర్.అంజయ్య,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి,మల్లేశం,ఎస్.ఐ జె.వరప్రసాద్ రెడ్డి,ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రవి మోహన్ బట్,ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్స్,ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొనడం జరిగింది.






# ప్రజావాణికి 103 ఫిర్యాదులు

**నిజామాబాద్ , ఆగస్టు 24 , నేటి శుభోదయ :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ భుజంగరావు అధికారులకు సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 103 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ భుజంగరావు తో పాటు ట్రైనీ కలెక్టర్ సురేష్,నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,జెడ్పీ సీఈఓ సాయాగౌడ్,డీఆర్డీఓ సాయన్న,డీపీఓ శ్రీనివాస్ రావులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ భుజంగరావు అధికారులను ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# పాలమాకుల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం యువకుడు మృతి

**- గుర్తుతెలియని ట్యాంకర్ ఢీకొని ద్విచక్ర వాహనదారుడు మృతి**







**రాజేంద్ర నగర్,24, నేటి శుభోదయ :** ఎయిర్‌పోర్టు–మామిడిపల్లి–శంషాబాద్ నుంచి జడ్చర్ల వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరు యువకులు పాలమాకుల సమీపంలో ప్రమాదానికి గురయ్యారు.కార్తీక్ రెడ్డి,వెంకట్ వాల్మీకి ప్రయాణిస్తున్న TG 07M 5472 నెంబర్ గల కేటీఎం ద్విచక్ర వాహనాన్ని గుర్తుతెలియని ట్యాంకర్ లారీ ఢీకొట్టినట్లు సమాచారం.ఈ ప్రమాదంలో వెంకట్ వాల్మీకి అక్కడికక్కడే మృతి చెందగా,కార్తీక్ రెడ్డికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.సమాచారం అందుకున్న వెంటనే ట్రాఫిక్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.ప్రమాదం కారణంగా రహదారిపై కొంతసేపు ట్రాఫిక్ నిలిచిపోయింది.ప్రమాదానికి కారణమైన ట్యాంకర్‌ను గుర్తించేందుకు పోలీసులు చర్యలు చేపట్టినట్లు సమాచారం.ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది.

# పుట్ట వానిగూడ గ్రామ ప్రజలకు విజ్ఞప్తి నేను చెప్పేది మన గ్రామం గురించి :రాజు నాయక్

**షాద్ నగర్,ఆగస్టు24, నేటి శుభోదయ :** ఎందుకంటే మన గ్రామంలో మననే ఒక కొత్త శుభవార్త తెలిసింది గ్రామకంఠంలో మట్టి అమ్మేసినారు లేదంటే మట్టి మాఫియా గవర్నమెంట్ తీసుకుంటుంది అని మాట్లాడుకుంటున్నారు ఇది నిజం కాదు గవర్నమెంట్ రోడ్డు వేసేవాడు కాంట్రాక్ట్ మట్టి మాఫియా మనిషి అతనికి మన ఊరి నుంచి మట్టి తీసుకునే హక్కు లేదు ఒకవేళ తీసుకున్న ఆ హక్కు మన గ్రామపంచాయతీ సర్పంచ్ మరియు వార్డ్ నెంబర్లు తీర్మానం చేస్తేనే... ఒకవేళ తీర్మానం చేయకుండా మాకు తెలియదు అంటే.ఎం ఆర్ ఓ ఏ విధంగా పర్మిషన్ ఇస్తారు.మట్టి మాఫియా మేము మాకు గవర్నమెంట్ హక్కిచ్చింది అన్నారు.అంటే మన గ్రామ ప్రజలం అందరం కలిసికట్టుగా తీర్మానం చేయకపోతే ఆ మట్టి ఎవరు తీసుకో వెళ్ళలేరు.సర్పంచ్ లేనిది ఒక్క ఎమ్మార్వో గాని కలెక్టర్ గాని గ్రామంలో అడుగుపెట్టలేరు,గ్రామానికి సర్పంచ్ లేని ఏ ఒక్క వస్తువు ముట్టలేరు సర్పంచ్ తీర్మానం చేయలేను అంటే మట్టిని తీయలేరు ఒకవేళ తీస్తే గ్రామకంఠం భూమిని పూర్తి బాధ్యులు సర్పంచ్ గారే ఎందుకు అంటే మన గ్రామంలో ఇల్లు కట్టిన స్కూల్ కట్టిన గ్రామ పంచాయతీ కట్టిన ప్రతి ఒక్కరికి మట్టి అవసరం కనుక మన గ్రామ ప్రజలందరం,యువత ఆలోచించండి మన గ్రామ కంట భూమి మట్టి తీసుకోకుండా చూడవలసిన మన అందరి బాధ్యత,మన గ్రామకంఠం భూమిని సర్వే చేసి గ్రీన్ పార్క్ పేరుతో చెట్ల ముక్కలు నాటడం జరిగింది.అవి తీసి ఇప్పుడున్న సర్పంచ్ కు తెలియకుండా మట్టి ఎలా పోతుంది.ఈ అన్యాయం జరుగుతే నేను ముందుంటా నా తరఫున మన గ్రామా 50% శాతం ప్రజలు దీనిమీద తీర్మానం చేసి సర్పంచ్ పదవిని తీసే విధంగా ముందుకు వెళ్తామని హెచ్చరిస్తున్నాం,ఎందుకంటే పోయినసారి గ్రామంలో ఆ మట్టి తీయకుండా చూసుకోవడం జరిగిందన్నారు.సర్పంచ్ కు తెలవకుండా అధికారులు ఎవరూ ముందల రాలేరు,ఇది నిజం గ్రామ యువత ఒక్కసారి ఆలోచించండి మీ గ్రామస్తుడు రాజు నాయక్.



# ప్రజాస్వామ్య వ్యవస్థలో చిక్కుముడులు వేస్తూ,ఫారంలు అందజేయకుండా ! ఓటు హక్కుకు భంగం కలిగిస్తారా !!

రాజేంద్ర నగర్,ఆగస్టు 24, నేటి శుభోదయ : ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) సమయంలో తల్లిదండ్రుల వివరాలు పొందుపరిచి మ్యాపింగ్ చేసిన వారికి కూడా కొంత మందికి నోటీసులు జారీ చేసి అందులో తాతల వివరాలు అడగడం వింతగా గోచరిస్తుంది,అంతే కాకుండా పాస్పోర్టు,10వ తరగతి చదువుకున్న సర్టిఫికెట్ జత పరచమని కోరుతూ కేవలం 5 రోజులలో జవాబు ఇవ్వాలని కోరుతున్నారు.భారత దేశంలో పుట్టి పెరిగిన మధ్య తరగతి ప్రజలు చదువుకోకుండా,పాస్పోర్టు లేకుండా,నగటు జీవితం గడుపుతున్న వారు ఇచ్చిన కొద్ది రోజుల సమయంలోనే సమాచారం ఇవ్వని యెడల ఓటు హక్కును కోల్పోవలసి ఉంటుందా ? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఇట్టి నిబంధనలను సడలించి ప్రజా సౌకర్యార్థం సరళీకరణ చేయాలని భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకులు అందె లక్ష్మణ్ రావు డిమాండ్ చేస్తున్నారు.ఓటు నమోదు కార్యక్రమంలో ఆక్షేపణలు, అభ్యంతరాలు,దిద్దుబాటులు ఆగష్టు 17 మొదలు సెప్టెంబర్ 16 వరకూ ఉండగా వారం రోజుల గడువు గడిచినను అధికారుల పాత్ర, నిర్లక్ష్య ధోరణి వలన ఫారం 6 భౌతికముగా అందుబాటులో లేకపోవడంతో 18 సంవత్సరంలు నిండిన యువత భౌతికంగా ఫారం 6 పూరించి తమ ఓటు హక్కును పొందలేక పోతోన్నారని,అట్లాగే అనివార్య కారణాల వలన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సమయంలో అందుబాటులో లేని ప్రజలు ఫారం 6 చిక్కక ఓటు హక్కును పొందలేక పోతున్నారని అందుకు అధికారుల నిర్లక్ష్య ధోరణియే కారణమనీ ప్రజలు గగ్గోలు పెడుతున్నారు.అదేవిధంగా ఓటర్ లిస్ట్లో ఉన్న లోటు పాట్లను సరి చేసుకోవడానికి,ఎక్కడో ఉన్న ఓటు హక్కును ఇక్కడికి మార్చుకోవడానికి ఫారం 8 అందుబాటులో లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు, నిరాశ నిస్పృహలకు గురౌతున్నారు.ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ జరిపిన అనంతరం కూడా కొంత మంది పేర్లు రెండు నియోజక వర్గాల్లో ఉన్నవని పసిగట్టడం జరిగిన దరిమిలా ఇట్టి ద్వంద పేర్ల నమోదును తొలగించడానికి ఫారం 7 భౌతికంగా అందుబాటులో లేకపోవడంతో సవరణ చేయలేక పోతున్నామని అందుకు సంబంధిత అధికారులు స్పందించి ప్రజా సౌకర్యార్థం వెంటనే ఫారం 6, 7, 8 భౌతికంగా అందుబాటులోకి తేవాలని ప్రజాసంక్షేమం,హక్కుల సాధన కొరకు భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకులు అందె లక్ష్మణ రావు డిమాండ్ చేస్తున్నారు.



# నేను సైతం 2.0'లో భాగంగా నాగోల్ లో 74 సీసీటీవీ కెమెరాల ప్రారంభంఎల్బీనగర్ ట్రాఫిక్ డీసీపీ బి. శ్రీనివాసులు.

నాగోల్, ఆగస్టు 24 , నేటి శుభోదయ : మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ పోలీసింగ్లో భాగంగా నిర్వహిస్తున్న 'నేను సైతం 2.0' కార్యక్రమంలో భాగంగా నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 74 సీసీటీవీ కెమెరాలను ఎల్బీనగర్ ట్రాఫిక్ డీసీపీ బి. శ్రీనివాసులు, నాగోల్ పోలీస్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ మక్బూల్ జానీ ప్రారంభించారు.కృషినగర్లోని పల్లవి డీబీఆర్ అపార్ట్మెంట్స్లో 30, రాఘవేంద్రనగర్ కాలనీ, తట్టి అన్నారం డబుల్ బెడ్రూమ్, అన్నవరపు సత్యనారాయణ కాలనీల్లో మరో 44 సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశారు. మొత్తం 74 కెమెరాలను బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ ట్రాఫిక్ ఏసీపీ బి. నవీన్రెడ్డి, ఎస్ఐలు పి. శివనాగ ప్రసాద్, ఉమ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డీసీపీ బి. శ్రీనివాసులు మాట్లాడుతూ..మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో 'నేను సైతం 2.0' కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు 2,58,457 సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఎల్బీనగర్ జోన్ పరిధిలో 81,183 కెమెరాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కెమెరాల ఏర్పాటులో ఎల్బీనగర్ జోన్లోని 104 మంది ప్రజలు భాగస్వాములయ్యారని తెలిపారు.ప్రజల భాగస్వామ్యంతో ఏర్పాటు చేస్తున్న సీసీటీవీ కెమెరాలు నేరాల నియంత్రణ, నిందితుల గుర్తింపు, ప్రజల భద్రతకు ఎంతగానో దోహదపడుతున్నాయని అన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.సీసీటీవీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నియంత్రణతో పాటు శాంతిభద్రతలను మరింత పటిష్ఠంగా నిర్వహించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో రాఘవేంద్రనగర్ కాలనీ, తట్టి అన్నారం డబుల్ బెడ్రూమ్, అన్నవరపు సత్యనారాయణ కాలనీ ప్రతినిధులు, అపార్ట్మెంట్ వాసులు డాక్టర్ విష్ణు, శ్రీనివాస్, వెంకట్రెడ్డి, శ్రీరాములు, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.x






# శంషాబాద్ ఎయిర్పోర్టులో సీఎం రేవంత్రెడ్డికి ఘన స్వాగతంలండన్ పర్యటన ముగించుకొని తెలంగాణకు వచ్చిన ముఖ్యమంత్రికి కాంగ్రెస్ శ్రేణుల ఆత్మీయ స్వాగతం

రాజేంద్ర నగర్,ఆగస్టు 24, నేటి శుభోదయ : లండన్ పర్యటన ముగించుకొని తెలంగాణకు విచ్చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్రెడ్డికి శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు.జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్,శంషాబాద్ మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు,మాజీ కౌన్సిలర్ పిలన్ల గోవి సంజయ్ యాదవ్,తెలంగాణ కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు నరేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో విమానాశ్రయానికి చేరుకున్నారు.ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి విమానాశ్రయానికి చేరుకున్న సందర్భంగా నాయకులు పుష్పగుచ్ఛాలు అందజేసి ఆత్మీయంగా స్వాగతం పలికారు.అనంతరం శాలువాతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు మరింత ముందుకు సాగాలని కాంగ్రెస్ శ్రేణులు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా సంజయ్ యాదవ్,నరేందర్ మాట్లాడుతూ..ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి విదేశీ పర్యటనను విజయవంతంగా ముగించుకొని రాష్ట్రానికి రావడం సంతోషంగా ఉందన్నారు.ఆయన నాయకత్వంలో తెలంగాణ మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో శంషాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.





# కాసు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ సమావేశం : హాజరైన ఎమ్మెల్యే కసిరెడ్డి



తలకొండపల్లి, ఆగస్టు 24, నేటి శుభోదయ : కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలందరూ ఐక్యంగా కృషి చేయాలని కల్వకుర్తి శాసనసభ్యుడు కసిరెడ్డి నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని శతాబ్ది టౌన్షిప్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ చేరవేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందుతాయని,క్షేత్రస్థాయిలో ప్రజలకు అండగా నిలవాలని సూచించారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందని, కార్యకర్తలు ఎవరూ నిరాశ చెందవద్దని భరోసా ఇచ్చారు.భవిష్యత్తులో అందరికీ తగిన పదవులు వస్తాయన్నారు. ప్రతిపక్షాలు చేసే విమర్శలను, అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని పిలుపునిస్తూ కార్యకర్తల్లో జోష్ నింపారు.ఎమ్మెల్యే దృష్టికి స్థానిక సమస్యలు:ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాలకు చెందిన పార్టీ కార్యకర్తలు, నాయకులు తమ ప్రాంతాల్లోని పెండింగ్ సమస్యలను, ప్రజా అవసరాలను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ..సమస్యలన్నింటినీ ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తానని, అధికారులతో మాట్లాడి నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు ఆయిల్ శ్రీనివాస్ గౌడ్, ఆమనగల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరసింహ, మహిళా సంఘం అధ్యక్షురాలు రమాదేవి, జిల్లా ఉపాధ్యక్షుడు భగవాన్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి రఘురాములు, మాజీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మహేష్, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర నాయకులు దశరథం, ఏఎంసీ, సింగిల్ విండో డైరెక్టర్లు, సర్పంచులు రాము, లక్ష్మణ్, రాజు, నాయక్, రమేష్,మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు తో పాటు ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వెల్జాల్ లో అత్యపత్య రాష్ట్ర స్థాయి ఎంపిక

### - పోటీలను ప్రారంభించిన మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్, వానరాసి వెంకటేష్




తలకొండపల్లి,ఆగస్టు24, నేటి శుభోదయ : తలకొండపల్లి మండలం వెల్జాల గ్రామంలో ని పీఎం శ్రీ ఉన్నత పాఠశాలలో సోమవారం ఏర్పాటు చేసిన అత్యపత్య రాష్ట్ర స్థాయి క్రీడల జట్టు ఎంపిక సన్నాహక మ్యాచ్లను మాజీ ఎంపీపీ, భారాస సీనియర్ నాయకులు శ్రీనివాస్ యాదవ్,వానరాసి వెంకటేష్ ప్రారంభించారు. రాష్ట్ర స్థాయి ఎంపిక మ్యాచ్లను వెల్జాల్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు.నాలుగు రోజులు పాటు నిర్వహించి మ్యాచులకు వచ్చే క్రీడాకారులకు భోజన వసతి తో పాటు క్రీడా దుస్తులు అందిస్తామని మాజీ ఎంపీపీ,భారాస సీనియర్ నాయకులు శ్రీనివాస్ యాదవ్, వానరాసి వెంకటేష్ తెలిపారు.రాష్ట్ర స్థాయి పోటీల రంగారెడ్డి జిల్లా జట్టు ను ఎంపిక చేయస్తున్నారు.ఇటీవల జరిగిన లంగిడి ఆటల పోటీలలో ఉత్తమ ప్రదర్శన కనబరచిన విద్యార్థులు కే చందు, అరుణ్ తో పాటు పి డి పరమేష్ ను సన్మానించి అభినందించారు.ఇంచార్జి హెచ్ఎం శ్రీదేవి ,అత్యపత్య జిల్లా ఇంచార్జి ప్రభాకర్,విలేకరి,విష్ణువర్ధన్,ఉపాధ్యాయులు శేఖర్,ఆదర్శ రావు,కల్పన క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నపురెడ్డిపల్లి ఆధ్యాత్మిక విద్య క్షేత్రంలో మద్యం బెల్ట్ షాపుల కలకలం

- **అన్నప్పురెడ్డిపల్లి మండల కేంద్రంలోని కీలక ప్రాంతాల్లోనే బెల్ట్ షాపులు ఉన్నాయంటున్న గ్రామస్తులు, అధికారుల తీరుపై ఆగ్రహం**











**ఖమ్మం, ఆగష్టు 24, నేటి శుభోదయ :**
అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రం ఆధ్యాత్మికతకు, విద్యా సంస్థలకు నిలయంగా ఉండాల్సిన ప్రాంతంలో మద్యం బెల్ట్ షాపుల వ్యవహారం ఆందోళన కలిగిస్తోందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మండల రెవెన్యూ కార్యాలయం (తహసీల్దార్ కార్యాలయం), పోలీస్ స్టేషన్, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల పరిసరాల్లోనే మద్యం విక్రయాలు జరుగుతున్నాయని వారు చెబుతున్నారు.ఆధ్యాత్మిక కేంద్రాలైన దేవాలయాలకు, ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లే మార్గాల్లో, ప్రధాన రహదారికి ఇరువైపులా మద్యం బెల్ట్ షాపులు ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులు, మహిళలు, భక్తులు, సాధారణ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.యువతపై తీవ్ర ప్రభావంబెల్ట్ షాపుల కారణంగా మద్యం సులభంగా అందుబాటులోకి రావడంతో యువత మద్యానికి బానిసవుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మద్యం మత్తులో జరిగే గొడవలు, అసాంఘిక కార్యకలాపాల వల్ల ప్రజలు, ముఖ్యంగా మహిళలు మరియు బాలికలు భద్రతపై ఆందోళన చెందుతున్నారని వారు పేర్కొంటున్నారు. ఇటువంటి వాతావరణం కొనసాగితే మండల అభివృద్ధి కుంటుపడుతుందని.. మహిళల భద్రతకు ముప్పు వాటిల్ల ప్రమాదం ఉందని ఆరోపిస్తున్నారుఅధికారుల తీరుపై ప్రశ్నలుప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, దేవాలయాలకు సమీపంలో మద్యం విక్రయాలు జరుగుతున్నాయన్న ఆరోపణలపై సంబంధిత శాఖల అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయా లేదా అన్న విషయాన్ని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాస్తవాలను వెల్లడించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.“మద్యం మత్తులో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే, అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదనే భావన ప్రజల్లో ఏర్పడింది” అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కలెక్టర్ జోక్యం చేసుకోవాలని డిమాండ్మండల కేంద్రానికి రావాలంటేనే ప్రజలు, భక్తులు భయపడే పరిస్థితి ఏర్పడకూడదని గ్రామస్తులు అంటున్నారు. ప్రజల భద్రత, యువత భవిష్యత్తు, విద్యార్థుల రక్షణను దృష్టిలో ఉంచుకుని జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించాలని వారు కోరుతున్నారు.మండలం లోని పర్మిట్ షాపుల యాజమాన్యాలు సిండికేట్ అయి ఎక్కువ ధరలకు మద్యం విక్రయిస్తూ ప్రభుత్వా నిబంధనలను తుంగలో తొక్కుతూ సామాన్యులపై భారం మోపుతున్నారని ఏజెన్సీ ప్రాంతం కావడంతో కల్తి ఈమద్యం కూడా బెల్ట్ షాపుల ద్వారా విక్రయించబడుతుందని అనేక ఆరోపణలు వెలువెత్తుతున్నాయి కేంద్రంలోని మద్యం బెల్ట్ షాపులపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న వాటిని తక్షణమే తొలగించాలని అన్నపురెడ్డిపల్లి గ్రామ ప్రజలు ప్రజావాణిలో ఫిర్యాదు చేసిడిమాండ్ చేస్తున్నారు.

# దిగివచ్చిన ప్రభుత్వం.. సమ్మె విరమణ..

**దేవరకద్ర, ఆగస్టు 24 , నేటి శుభోదయ :**
ఆటో డ్రైవర్ల మొదటి విడతా పోరాటంలో ప్రభుత్వం దిగివచ్చి చర్చలు జరిపింది. అణుగాను ఆటో సమ్మె విరమిస్తున్నట్లు జిల్లా నాయకులు రాము తెలిపారు. ఆటో డ్రైవర్ యూనియన్ నాయకులంతా కూడా సోమవారం విలేకరులతో మాట్లాడారు. చర్చల సారాంశం ఏందంటే ప్రత్యేకమైన డిమాండ్ సంక్షేమ బోర్డు, దాని విషయంలో కార్మిక శాఖ, రవాణా శాఖ ఈ రెండు కలిసి తర్వాత ఆటో డ్రైవర్ల నుంచి శేషు వస్తది కాబట్టి ఆది కలుపుకొని సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి కాబట్టి ఇవి రెండు కార్మిక శాఖ రవాణా శాఖ కూర్చొని డ్రాపింగ్ తయారుచేసి ముందుకు వెళ్లాలి కాబట్టి దీనికి సమయం పడుతుంది కాబట్టి వచ్చే నెల మొదటి వారంలో ఈ పని ప్రారంభిస్తామని,మిగతా డిమాండ్స్ 12000 కావచ్చు మిగతా డిమాండ్స్ అన్ని కూడా సానుకూలంగా స్పందించారు అవన్నీ కూడా చేస్తామని చెప్పారు కాబట్టి మనల్ని ప్రభుత్వం సమయం అడిగింది. కాబట్టి మనం వారికి సమయం ఇచ్చాము పోరాటాన్ని ఆపలేదు వాయిదా వేసుకున్నము మొదటి వారంలో ప్రభుత్వము మన డిమాండ్స్ మొదలు పెడుతుంది. ఒకవేళ వాళ్ళు మోసం చేయాలని చూస్తే యుద్ధం మళ్లీ మొదలవుతుంది.ఈ కార్యక్రమంలో కే రాము. ప్రధాన కార్యదర్శి జేఏసీ మహబూబ్ నగర్ జిల్లా కోట్ల రామకృష్ణ ప్రధాన కార్యదర్శి... శ్రీ వీర గురు ఆటో యూనియన్ దేవరకద్ర మరియు సంఘం సభ్యులు పాల్గొన్నారు.





# దేవస్థానంలో భక్తులకు అన్నదానం..

**దేవరకద్ర, ఆగస్టు 24, నేటి శుభోదయ :**
దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక ఈశ్వర వీరపయ్య స్వామి దేవస్థానంలో సోమవారము భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నీర్వహించారు. శ్రావణమాసంలో రెండవ సోమవారం సందర్భంగా గ్రామానికి చెందిన కురువ లక్ష్మమ్మ కుమారుడు కురువ శీను నాగ లత దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి వారము భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం వస్తున్నది అని అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు సిబ్బంది వారు పాల్గొన్నారు.



# అంజయ్య నగర్ భవన నిర్మాణ ప్రమాదంపై తీవ్ర ఆందోళన, ఆగ్రహం వ్యక్తం .




**మాదాపూర్, ఆగష్టు 24, నేటి శుభోదయ :**
మాదాపూర్ అంజయ్య నగర్ లో కేవలం 50 గజాల స్థలంలో ఏకంగా 7 అంతస్తుల నిర్మాణం చేపట్టడం, సంబంధిత అధికారులు తమ విధులపట్ల నిర్లక్ష్యం వహించడం అత్యంత ఆందోళనకరం అని ఈ ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు జరిగిన నష్టానికి ఎవరు బాధ్యత వహిస్తారు? అక్రమ, నిబంధనలకు విరుద్ధమైన నిర్మాణాలను అడ్డుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ విభాగం ముందస్తుగా చర్యలు తీసుకుని ఉంటే ఈ ప్రమాదాన్ని నివారించే అవకాశం ఉండేది.మృతిచెందిన వారి పట్ల సానుభూతితో పాటు, ఈ ఘటనకు దారితీసిన అధికారుల నిర్లక్ష్యంపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠినచర్యలు తీసుకోవాలని కోరుతున్నాం అని ఇకపై ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా టౌన్ ప్లానింగ్ అధికారులు నిబంధనలను కఠినంగా అమలు చేసి, అక్రమ నిర్మాణాలపై తక్షణ చర్యలు తీసుకోవాలి అని రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మన్నె నరేందర్ ముదిరాజ్ అన్నారు. ప్రజల ప్రాణాల కంటే ఏ నిర్మాణమూ, ఏ అనుమతీ, ఏ ఒత్తిడీ ముఖ్యం కాదు అని కాసుల కి దాసోహం అయి పట్టుతప్పుతున్న పట్టణ ప్రణాళిక విభాగం అధికారుల పై నిఘా వర్గాలు దృష్టి సారించి అక్రమ భవన నిర్మాణ దారులను కట్టడి చేయాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# అధికారులు పలుమార్లు హెచ్చరించిన తీరుమారని రేషన్ డీలర్ లగిశెట్టి వెంకటేశ్వర్లు

- **రాజకీయ అండదండతో జనాల్ని మోసం చేస్తున్న స్పందించని పౌరసరఫరాల శాఖ**




**ఖమ్మం, ఆగష్టు 24, నేటి శుభోదయ**
ఖమ్మం నగరంలో గల ఖానాపురం హవేలీ పరిధిలోని ఐదో డివిజన్ రేషన్ డీలర్ లగిశెట్టి వెంకటేశ్వర్లు బియ్యం దందాకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. గత నాలుగు రోజులుగా పత్రికల్లో వస్తున్న వార్తలను పట్టించుకోకుండా అధికారులు హెచ్చరించిన అధికారుల మాటను పెడచెవిన పెడుతూ నన్నెవరూ ఆపలేరు, నాకు నచ్చిన విధంగా నేను ప్రవర్తిస్తాను అని ప్రజలతో దుర్భాషలాడుతూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. నిన్న ఉదయం సుమారు 10 నుంచి 12 మంది రేషన్ కార్డు లబ్దిదారులను వేలిముద్రలు వేయించుకొని వారికి కోటా ప్రకారం రావలసిన బియ్యం లో సగం బియ్యం ఇచ్చి, సగం బియ్యం నేను తర్వాత ఇస్తాను అని చెప్పి పంపించడం జరిగింది. ఈ విషయాన్ని స్థానిక నాయకులు చరవాణి ద్వారా అర్బన్ తహసీల్దార్ దృష్టికి తీసుకువెళ్లగా అర్బన్ తహసీల్దార్ వెంటనే స్పందించి ఆ యొక్క రేషన్ డీలర్ షాపు వద్దకు వారి అధికారులు పంపించి తక్షణమే రేషన్ షాపుకు తాళం వేయించడం జరిగింది. కానీ రేషన్ షాపులో బియ్యం అవుకతోకలు రికార్డు మార్పిడిలు అర్ధరాత్రి ఒంటి గంట తర్వాత రేషన్ షాపులో ఉన్నటువంటి బియ్యాన్ని అక్రమంగా తరలించాడని ఆ రేషన్ షాపు చుట్టుపక్కల ఉన్న ప్రజలు పెద్ద ఎత్తున ఈరోజు ఎంక్వయిరీ కోసం వచ్చిన రెవెన్యూ ఇన్స్పెక్టర్ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది. వీఆర్ఏ రాంబాబు లగిసెట్టి వెంకటేశ్వర్లు రేషన్ షాపును దగ్గరుండి మోయించి తాళం వేస్తున్నటువంటి తరుణంలో రేషన్ డీలర్ మధ్య మత్తులో ఉండి రేషన్ షాపులో సేవించి మిగిలిపోయిన కాళీమధ్యం బాటిల్ను అధికారుల ముందే తీసుకొని వచ్చి బయట వేయడం అధికారులు మమ్మల్ని ఏమి చేయలేరు అన్న దూరంలో రేషన్ డీలర్ లగిసెట్టి వెంకటేశ్వర్లు నిర్వాహకం బయటపడుతుంది. నిత్యం మద్యం సేవించి రేషన్ కోట బియ్యం కోసం వచ్చినటువంటి ప్రజలను అసభ్య పదజాలంతో దూషిస్తూ ఆడవారు పిల్లలు అనే మర్యాద లేకుండా వాళ్ళను రకరకాల ఇబ్బందులకు గురి చేస్తూ వారు తీసుకొని వచ్చినటువంటి బ్యాగులను కాలితో తండటం నాకు నచ్చిన టైంలోనే నేను రేషన్ కోటా బియ్యం ఇస్తాను. మీరు వచ్చినప్పుడు ఇవ్వను అని వాళ్ళని బెదిరింపులకు గురి చేయటం జరుగుతుంది. ఆర్ ఐ సమక్షంలో నిర్వహించినటువంటి పంచనామాలో రేషన్ డీలర్ అయినటువంటి లగిసెట్టి వెంకటేశ్వర్లకు ఒక్క వ్యక్తి కూడా అనుకూలంగా చెప్పకపోవడం అతని మీద పలు ఫిర్యాదులు చేయటం కొసమెరుపు ఇక్కడ జరుగుతున్న రేషన్ దందాను అక్రమాలను బయటపెట్టినటువంటి స్థానిక నాయకులను ప్రస్తుతం అధికారంలో ఉన్నటువంటి ఖమ్మం ఎమ్మెల్యే, మంత్రివర్యులు తుమ్మల ప్రధాన అనుచరుడు వారిని బెదిరింపులకు గురి చేయటం ఆ రేషన్ షాపు జోలికి మీరు వెళ్ళవద్దు వెళ్లినచో మీరు చాలా ఇబ్బందులు పడతారు అని వారిని హెచ్చరించటం ఆశ్చర్యకరం ఇతనపై తక్షణమే చర్య తీసుకొని రేషన్ షాపు లైసెన్సును రద్దుచేసి ఆ స్థానంలో స్థానిక నిరుద్యోగ యువతీ యువకులకు అవకాశం కల్పించవలసిందిగా ప్రజలు పెద్ద ఎత్తున రేషన్ షాప్ ముందు ఆందోళన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మత్తు రహిత యువ భారత్ ఉద్యమం - వల్లభి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కార్యక్రమం









**ఖమ్మం, ఆగస్టు 24, నేటి శుభోదయ :**
యువతను మత్తు పదార్థాలు, ఇతర హానికరమైన వ్యసనాలకు దూరంగా ఉంచి, ఆరోగ్యకరమైన, బాధ్యతాయుతమైన సమాజ నిర్మాణానికి దోహదపడే లక్ష్యంతో మత్తు రహిత యువ భారత్ ఉద్యమం కార్యక్రమాన్ని వల్లభి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రక్ష ఆసుపత్రి అధినేత వైద్యుడు గోంగూర వెంకటేశ్వర్లు, సీనియర్ న్యాయవాది బిచ్చల తిరుమల రావు, రక్ష ఆరోగ్య సేవా బృందం, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బండి ఉషారాణి, గ్రామ సర్పంచ్ భిక్షాల భిక్షం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యుడు వెంకటేశ్వర్లు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, మత్తు పదార్థాల వినియోగం వ్యక్తి ఆరోగ్యానికే కాకుండా కుటుంబం, విద్య, భవిష్యత్తు, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు. మత్తు మందులు వద్దు, జీవితం ముద్దు అనే నినాదంతో విద్యార్థుల్లో చైతన్యం కల్పిస్తూ, మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని, ఇతరులను కూడా వ్యసనాల నుంచి కాపాడేందుకు తమ వంతు బాధ్యతగా అవగాహన కల్పిస్తామని విద్యార్థులతో మత్తు రహిత భారత్ ప్రతిజ్ఞ చేయించారు. యువత ఆరోగ్యంగా, క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా ఎదిగితేనే బలమైన, అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించగలమని వైద్యుడు వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. సీనియర్ న్యాయవాది బిచ్చల తిరుమల రావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే సామాజిక, చట్టపరమైన పరిణామాలను సంక్షిప్తంగా వివరించారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండటమే కాకుండా, తమ స్నేహితులు, సమాజంలోని యువతను కూడా చెడు వ్యసనాల నుంచి దూరంగా ఉంచేందుకు చైతన్యవంతులైన పౌరులుగా ముందుకు రావాలని ఆయన సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు, సమాజ శ్రేయస్సు కోసం ఇలాంటి అవగాహన కార్యక్రమాలకు పాఠశాల వేదికను అందిస్తూ సహకరిస్తున్న ప్రధానోపాధ్యాయురాలు బండి ఉషారాణి, గ్రామంలో సామాజిక బాధ్యతతో కార్యక్రమాలకు సహకరిస్తున్న సర్పంచ్ భిక్షాల భిక్షం వైద్యుడు వెంకటేశ్వర్లును ప్రత్యేకంగా అభినందించారు. దేశ భవిష్యత్తైన విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, మంచి భవిష్యత్తు కోసం వైద్యుడు వెంకటేశ్వర్లు చేస్తున్న నిరంతర కృషి ఎంతో అభినందనీయమని వారు పేర్కొన్నారు. దేశం కోసం, దేశ యువత కోసం, ఆరోగ్యకరమైన సమాజం కోసం వైద్యుడు వెంకటేశ్వర్లు చేస్తున్న సేవలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని వారు కొనియాడుతూ, వైద్యుడు వెంకటేశ్వర్లు, సీనియర్ న్యాయవాది బిచ్చల తిరుమల రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వైద్యుడు వెంకటేశ్వర్లు కూడా కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన గ్రామ సర్పంచ్ భిక్షాల భిక్షం, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బండి ఉషారాణిలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం పాఠశాల స్థాయిలోనే మత్తు పదార్థాలపై అవగాహన కల్పించేందుకు సహకరిస్తున్న వారి సేవలను అభినందిస్తూ, వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. రక్ష ఆసుపత్రి ఆరోగ్య సేవా బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన పెంపొందించడంతో పాటు, ఆరోగ్యకరమైన జీవనశైలి, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతపై చైతన్యం కల్పించారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ప్రతి పాఠశాల, ప్రతి గ్రామం, ప్రతి యువతకు చేరేలా కొనసాగించాలని కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆకాంక్షించారు.

## చండీగఢ్ పత్రికా మండలి బృందం తెలంగాణ పనిచేస్తున్న పాత్రికేయుల సంఘ కార్యాలయ సందర్శన



**హైదరాబాద్, ఆగస్టు 24 నేటి శుభోదయ :**
చండీగఢ్ పత్రికా మండలి ప్రతినిధుల బృందం సోమవారం బషీర్ బాగ్ లోని తెలంగాణ పనిచేస్తున్న పాత్రికేయుల సంఘం కార్యాలయాన్ని సందర్శించింది. చండీగఢ్ పత్రికా మండలి అధ్యక్షుడు దుగ్గల్ నేతృత్వంలోని పాత్రికేయుల బృందం ఈ సందర్భంగా తెలంగాణ మీడియా అకాడమీ అధ్యక్షుడు, భారత పాత్రికేయుల సంఘం మాజీ అధ్యక్షుడు కె. శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణలో పాత్రికేయుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను శ్రీనివాస్ రెడ్డి వారికి వివరించారు. అలాగే పాత్రికేయుల వృత్తిపరమైన సమస్యల పరిష్కారం కోసం సంఘం చేస్తున్న కృషిని వివరించారు. హైదరాబాద్ కేంద్రంగా సంఘ కార్యకలాపాల పనితీరును వారికి వివరించారు. తెలంగాణ పనిచేస్తున్న పాత్రికేయుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన పలు కార్యక్రమాల వివరాలను తెలుసుకొని చండీగఢ్ పాత్రికేయుల బృందం ప్రశంసించింది. వృత్తిపరంగా నిబద్ధత కలిగిన పాత్రికేయుల సంక్షేమం కోసం చేస్తున్న కృషిని అభినందించింది. సంఘ రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి వారి వెంట ఉన్నారు.

## వైభవోపేతంగా గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు : జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

- వినాయక విగ్రహాల తరలింపు సమయంలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు
- అక్రమ విద్యుత్ కనెక్షన్లు, అధిక శబ్దం, రోడ్ల ఆక్రమణలకు తావు ఇవ్వద్దు
- నిమజ్జన పాయింట్ల వద్ద నీటి లభ్యతకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలి
- గణేష్ నవరాత్రి ఉత్సవాలు, వినాయక నిమజ్జన ఏర్పాట్లపై ఉత్సవ కమిటీ సభ్యులు,అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్, సిపీదు



**ఖమ్మం, ఆగస్టు 24, నేటి శుభోదయ :**
వైభవోపేతంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు, వినాయక నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.కలెక్టరేట్‌లో గణేష్ ఉత్సవాలు, నిమజ్జన ఏర్పాట్లపై పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ఉత్సవ కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో గణేష్ ఉత్సవాలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు అందిస్తున్న సహకారం అభినందనీయమని, గణేష్ ఉత్సవాల నిర్వహణకు అవసరమైన అనుమతులు నిబంధనల మేరకు అందిస్తామని తెలిపారు.ప్రతి గణేష్ మండపానికి ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని, మండపాలు ఏర్పాటు చేసే సమయంలో ప్రజలు, వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా చూడాలని, పూర్తి రోడ్డు ఆక్రమించేలా మండపాలు ఏర్పాటు చేయరాదని సూచించారు.వినాయక విగ్రహాల తరలింపు సమయంలో విద్యుత్ షాక్ ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. విద్యుత్ మండపాల వద్ద షార్ట్ సర్క్యూట్‌కు అవకాశం లేకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అక్రమ విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేయరాదని అన్నారు. అనవసరంగా భారీ సౌండ్ బాక్సులు ఏర్పాటు చేయకుండా నిబంధనలు పాటించాలని సూచించారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జనాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ స్వీయ నియంత్రణ పాటించాలని, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీస్ అధికారులకు పూర్తిస్థాయిలో సహకరించాలని కలెక్టర్ కోరారు.ప్రస్తుతం నీటి లభ్యత తక్కువగా ఉన్న నేపథ్యంలో గణేష్ నిమజ్జనానికి అవసరమైన నీటి సరఫరాపై ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అన్నారు. నీటిని ఎక్కడి నుంచి తీసుకురావాలి, ఎలా నిల్వ చేయాలి అనే అంశాలపై ముందుగానే చర్యలు ప్రారంభించాలని, నీటి నిల్వ సాధ్యం కాని ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.నిమజ్జనం పాయింట్ల వద్ద అవసరమైన బ్యారికేడ్లు, క్రేన్లు, త్రాగునీరు, లైటింగ్ తదితర ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. నిమజ్జనం సందర్భంగా జిల్లాలో ఎక్కడా మద్యం విక్రయాలు జరగకుండా మద్య నిషేధాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని ఆదేశించారు.ప్రతి నిమజ్జన పాయింట్ వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, 108 వాహనం, పాము కాటు మందులు అందుబాటులో ఉంచాలని అన్నారు. నిమజ్జన పాయింట్ల వద్ద మూడు షిఫ్టుల్లో పారిశుధ్య సిబ్బందిని నియమించి నిరంతరం పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైన చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు.నిమజ్జన పాయింట్ల వద్ద క్రేన్లకు అదనపు డ్రైవర్లు, క్రేన్ మరమ్మతులు చేసే మెకానిక్‌లను అందుబాటులో ఉంచాలని అన్నారు. నిమజ్జనం రోజున ఉదయం 6 గంటలకే క్రేన్లు సిద్ధంగా ఉండేలా చూడాలని సూచించారు. విగ్రహాల తరలింపుకు అడ్డుగా వచ్చే చెట్టు కొమ్మలను ముందుగానే తొలగించాలని అన్నారు.నిమజ్జన పాయింట్ల వద్ద అవసరమైన మేరకు గజ ఈతగాళ్లను షిఫ్టుల వారీగా నియమించాలని, స్విమ్మర్లతో ముందుగానే చర్చించి వారికి విధుల షిఫ్ట్ వివరాలను తెలియజేయాలని అన్నారు. ప్రతి వినాయక మండపం వద్ద పోలీస్, ఫైర్, విద్యుత్, వైద్య తదితర అత్యవసర సేవల సంప్రదింపు వివరాలతో కూడిన చిన్న పోస్టర్ ఏర్పాటు చేయాలని సూచించారు.గణేష్ విగ్రహాల నిమజ్జనానికి అవసరమైన రూట్ మ్యాప్‌ను ముందుగానే సిద్ధం చేయాలని, నిమజ్జన రూట్లలో అవసరమైన రోడ్డు మరమ్మతు పనులను వెంటనే పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో ఎత్తైన విగ్రహాల తరలింపును ప్రత్యేకంగా పర్యవేక్షించాలని సూచించారు.నిమజ్జన పాయింట్లకు అప్రోచ్ రోడ్లు సక్రమంగా ఉండేలా చూడాలని, ప్రతి వినాయక మండపాన్ని రిజిస్టర్ చేసి, అక్కడ చేపడుతున్న ఏర్పాట్ల వివరాలను ముందుగానే సేకరించాలని అన్నారు. విగ్రహాల తరలింపుకు అడ్డుగా ఉన్న ఇంటర్నెట్, టీవీ కేబుళ్లను సరిచేయాలని సూచించారు.ప్రతి గణేష్ మండపానికి ప్రభుత్వం నిబంధనల మేరకు విద్యుత్ కనెక్షన్ అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. లైన్‌మ్యాన్ ద్వారా విద్యుత్ కనెక్షన్ అందించేలా చూడాలని, ప్రజలు స్వయంగా విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేసుకుని ప్రమాదాలకు గురికావద్దని కలెక్టర్ కోరారు.పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ అన్ని శాఖలు, ఉత్సవ కమిటీలు సమన్వయంతో పనిచేసి గణేష్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు జరిగేలా శాంతి కమిటీ సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. నిమజ్జనం రోజున శోభాయాత్ర, చివరి పూజ కార్యక్రమాలను ఉత్సవ కమిటీ సభ్యులు ప్రణాళిక చేసుకోవాలని కోరారు. విగ్రహాల తరలింపునకు అవసరమైన వాహనాలను ముందుగానే బుక్ చేసుకోవాలని, రూట్ మ్యాప్‌ను ముందుగానే ఖరారు చేసుకోవాలని సూచించారు. మున్సిపల్ కార్పొరేషన్, ఉత్సవ కమిటీలు, పోలీస్ అధికారులు సమన్వయంతో నిమజ్జన రూట్ మ్యాప్‌ను ఖరారు చేయాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ల వద్ద తగినంత త్రాగునీరు అందుబాటులో ఉంచాలని, అవసరమైన డ్రైవర్లు, మెకానిక్‌లను అందుబాటులో ఉంచాలని సూచించారు. నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు పోలీస్ శాఖ నుంచి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు.ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ సెప్టెంబర్ 15లోగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తామని తెలిపారు. నిమజ్జన రూట్లలో స్ట్రీట్ లైటింగ్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో గణేష్ నవరాత్రి ఉత్సవాలకు ప్రతి సంవత్సరం అధికారులు అందిస్తున్న సహకారం అభినందనీయమని అన్నారు. ఈసారి కూడా అధికారులు, పోలీస్, మున్సిపల్, విద్యుత్, ఫైర్, వైద్య శాఖలు సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లు చేయాలని కోరారు.ప్రస్తుతం మున్నేరు నదిలో నీటి లభ్యత తక్కువగా ఉన్నందున వినాయక విగ్రహాల నిమజ్జనానికి అవసరమైన నీటిని ముందుగానే అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నిమజ్జన పాయింట్ల వద్ద కనీసం 7 ప్లాట్ ఫాం లు, 7 క్రేన్లు ఏర్పాటు చేయాలని కోరారు.సెప్టెంబర్ 14న వినాయక చవితి, సెప్టెంబర్ 23న నిమజ్జనం నిర్వహించనున్న నేపథ్యంలో ప్రతి గణేష్ మండపానికి అవసరమైన అనుమతులు త్వరగా మంజూరు చేయాలని, ఉత్సవాల సందర్భంగా ప్రభుత్వం ఉచిత విద్యుత్ సౌకర్యాన్ని ప్రతి మండపానికి అందేలా చూడాలని కోరారు. నిమజ్జనం రోజున నిర్వహించే శోభాయాత్ర రూట్‌లో రోడ్డు మరమ్మతులు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, విగ్రహాల తరలింపులో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.గణేష్ మండపాల వద్ద అక్రమ విద్యుత్ కనెక్షన్లు లేకుండా, రోడ్లను పూర్తిగా ఆక్రమించకుండా ఉత్సవాలు నిర్వహించేలా కమిటీ సభ్యులు సహకరిస్తారని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు, నిమజ్జనం జరిగేలా పోలీస్, జిల్లా యంత్రాంగానికి పూర్తి సహకారం అందిస్తామని ఉత్సవ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.అనంతరం గణేష్ మండపం నిర్వాహకులకు సూచనలు తెలుపుతూ ముద్రించిన కరపత్రాలను జిల్లా కలెక్టర్, సిపి ఆవిష్కరించారు.ఈ సమావేశంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా రెవెన్యూ అధికారి రామ్మూర్తి, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, విద్యుత్ ఎస్ఇ శ్రీనివాసా చారి, జిల్లా పంచాయతీ అధికారి వినోద్ కుమార్, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. రామారావు, జిల్లా రవాణా అధికారి శ్రీనివాసరావు, జిల్లా ఎక్సైజ్ అధికారి జానయ్య, జిల్లా అగ్నిమాపక అధికారి అజయ్ కుమార్,స్తంభాద్రి ఉత్సవ సమితి ప్రెసిడెంట్ వినోద్ లహోటి, వర్కింగ్ ప్రెసిడెంట్ జి. విద్యాసాగర్, జనరల్ సెక్రటరీ కె. జయపాల్ రెడ్డి, కన్వీనర్ కన్నం ప్రసన్న కృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ అల్లిక అంజయ్య, ట్రెజరర్ ఎం. శ్రీహరి, సెక్రటరీ డోవలె సాయికిరణ్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 1,570వ రోజు నిరంతర జాతీయ పతాక ఆవిష్కరణ

**హైదరాబాద్, ఆగస్టు 24, నేటి శుభోదయ :**
దేశభక్తి, జాతీయ ఐక్యతకు ప్రతీకగా రాజకీయ నాయకుడు, వ్యాపారవేత్త ఏలుక సురేష్ గౌడ్ సోమవారం వరుసగా 1,570వ రోజు భారత జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆయన సన్నిహిత మిత్రుడు ఆర్.కె. బాబన్న పాల్గొన్నారు. అలాగే వందే ప్రజా ఎం.కె. శ్రీనివాస్, ఉపేందర్ ప్రసాద్ దూబే, డి.ఎన్. రావు, రాఘవేంద్ర గౌడ్, ములుగు అనిత తదితర ప్రముఖులు, సామాజిక నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏలుక సురేష్ గౌడ్ మాట్లాడుతూ జాతీయ పతాకం దేశ గౌరవానికి, ఐక్యతకు, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు ప్రతీక అని అన్నారు. ప్రతి రోజూ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించడం ద్వారా యువతలో దేశభక్తిని పెంపొందించి, రాజ్యాంగ విలువలను పరిరక్షించే బాధ్యతను గుర్తు చేయడమే తన లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు అమరవీరులకు నివాళులర్పించి, జాతీయ సమైక్యత, సామాజిక సామరస్యం, బాధ్యతాయుత పౌరసత్వాన్ని బలోపేతం చేయాలని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగిసింది.






Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620